2లో...

## యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సేవలో గవర్నర్ తమిళిసై



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ శుక్రవారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గవర్నర్‌కి యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సాదర స్వాగతం పలికారు. ప్రధాన ఆలయం

16లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 04, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు






## డబుల్ ఎంట్రీ ఓట్ల.. తొలగింపు

### ఫొటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో గుర్తింపు
### కొనసాగుతున్న ప్రక్రియ

**నడిగూడెం, ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డబుల్ ఓట్ల నమోదు ఏరివేత కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. ఒకరికి ఒకే ఓటు ఉండాలనే ఉద్దేశ్యంతో డబుల్ ఓట్ల ఏరివేత ముమ్మరంగా జరుగుతుంది. ఒకవైపు నూతన ఓట్ల నమోదు, మరో వైపు డబల్ ఓట్ల ఏరివేతలో అధికారులు నిమగ్నమయ్యారు. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో డబుల్ ఓట్ల నమోదును గుర్తించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పనులు దొరకక ఎంతో మంది ఉపాధి నిమిత్తం పట్టణాలు, నగరాలకు వలస వెళ్లారు. పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ అక్కడే ఉండి తిరిగి ఓట్లు పొందారు. దీంతో పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీ)యాప్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొనసాగుతుంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి డబల్ ఎంట్రీ ఓట్లను తొలగిస్తున్నారు.

అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు ఎంతో పవిత్రమైనది. ఓటు అనే ఆయుధంతో పాలకులను ఎన్నుకోవచ్చు. సమయం వచ్చినప్పుడు దింపేయచ్చు. ఐదు సంవత్స రాలకొకసారి జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఓటు అనే వజ్రాయుధంతో అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయిస్తారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు ఎంతో ప్రాధాన్యతను

2లో...



2లో...

## శ్రీ లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు

**కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు**

సూర్యాపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:
శ్రీ లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం పెద్దగట్టు జాతర జరుగు ప్రదేశాలను కలెక్టర్, జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గట్టు వద్ద సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా

## రైతులను.. ముంచారు

- విడుదల డాక్యుమెంట్ ఉన్న వారికి రుణాల నోటీసులు
- బిత్తరపోయిన రైతులు
- చనిపోయిన వారి పేరుతో కూడా రుణాలు

**అనంతగిరి, ప్రభాతవార్త :** ఉమ్మడి నడిగూడెం మండలంలోని వాయిలసింగారం, తెల్లబెల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సుమారు 1200 మంది ఖాతాదారులు ఉన్నారు. ఈ సొసైటీలో పాలకులు, అధికారులు సమన్వయంతో ఇష్టానుసారంగా రైతులను ముంచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు, పాలకులు ఒకరికొకరు సమన్వయంతో రుణమాఫీతో వచ్చిన రెన్యువల్ సొమ్మును కాజేసి చేతులు దులుపుకున్నారు. సుదీర్ఘకాలం పనిచేసిన సెక్రటరీ పాలకులను మభ్యపెట్టి అక్రమాలకు తెరలేపారు.



2లో...

2లో..

## పాతగుట్టలో ఘనంగా శ్రీ స్వామివారి తిరుకళ్యాణత్సోవం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి క్షేత్రం పాతగుట్టలో శుక్రవారం తిరు కళ్యాణ మహోత్స వ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా స్వామి వారు అశ్వవాహన సేవలో



2లో...

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త
జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎస్పీ అపూర్వరావు శుక్రవారం జిల్లా జడ్జి జగ్జీవన్‌కుమార్‌ను కోర్టు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని కలెక్టర్



2లో...

# డబుల్ ఎంట్రీ ఓట్ల తొలగింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

సంతరించుకుంది. బ్యాలెట్ అత్యంత శక్తివంతమైంది. అధిక జనాభా కలిగిన భారతదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని అనుసరిస్తున్నాము. చట్టసభలకు సభ్యులను ఓటర్లు ఓట్లు వేసి గెలిపించి పంపుతారు. ఈ నేపథ్యంలో ఓటు శక్తివంతమైన ఆయుధంగా మారింది. అందుకే స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. దేశంలో 1950, జనవరి 25న భారత ఎన్నికల సంఘాన్ని స్థాపించారు. ఆ రోజున జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుతుంటారు. ఐదు సంవత్సరాలకొకసారి ఎన్నికలను ఎన్నికల సంఘమే నిర్వహిస్తుంది. భారత రాజ్యాంగంలోని 324 నిబంధన ప్రకారం భారత ఎన్నికల సంఘం తన విధులను నిర్వహిస్తుంది. ఎన్నికల నిర్వహణతో పాటు ఓటర్ల నమోదు తదితర కార్యక్రమాలను నిర్వహించడం ఎన్నికల సంఘం బాధ్యత. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ. 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తులు చేస్తారు. బిఎల్‌వోలు విచారణ జరిపి నివేదికలను అధికారులకు సమర్పిస్తారు. అనంతరం ఓటు హక్కును పొందుతున్నారు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డబుల్ ఓట్ల నమోదు ఏరివేత కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. ఒకరికి ఒకే ఓటు ఉండాలనే ఉద్దేశ్యంతో డబుల్ ఓట్ల ఏరివేత ముమ్మరంగా జరుగుతుంది. ఒకవైపు నూతన ఓట్ల నమోదు మరో వైపు డబుల్ ఓట్ల ఏరివేతలో అధికారులు నిమగ్నమయ్యారు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో డబుల్ ఓట్ల నమోదును గుర్తించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పనులు దొరకక ఎంతో మంది ఉపాధి నిమిత్తం పట్టణాలు, నగరాలకు వలస వెళ్లారు. పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ అక్కడే ఉండి తిరిగి ఓట్లు పొందారు. దీంతో పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీ)యాప్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొనసాగుతుంది. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి డబల్ ఎంట్రీ ఓట్లను తొలగిస్తున్నారు. ఓటర్లను సంప్రదించి ఎక్కడ ఓటు ఉంచాలో తెలుసుకుని వారి అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకుంటున్నారు. ఓటర్లు ఎక్కడ ఓటు ఉంచమంటే అక్కడే ఉంచి మరో చోట ఉన్న ఓట్లను యాప్ ద్వారా తొలగిస్తున్నారు. రాష్ట్రంలో 2,99,74,919 మంది ఓటర్లు ఉన్నట్లు జనవరి 5న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ప్రకటించారు. ఇందులో పురుషులు 1,50,74,919, మహిళలు 1,49,24,718 మంది పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికలు ఈ జాబితాతోనే నిర్వహించనున్నారు. ఓటర్ల నమోదు నిరంతర కార్యక్రమం కావడంతో ఎన్నికల ప్రకటన నాటికి కొత్త ఓటర్లకు కూడా ఓటు హక్కు కల్పించనున్నారు. ఇదిలా ఉండగా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అధికారులు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. డబుల్ ఎంట్రీలు తొలగించడంతో పాటు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కూడా కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా మృతి చెందిన వారి వివరాలు సేకరించి విచారణ జరిపి పేర్లను తొలగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎంతమంది ఓటర్లు ఉన్నారో లెక్క చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# రైతులను ముంచారు

**(మొదటి పేజీ తరువాయి..)**

అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుంటే రైతులు గుండెలు బాదుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రుణమాఫీ పేరుతో పెద్దపీట వేసింది. ఈ రుణమాఫీ పథకాన్ని ఆసరాగా చేసుకుని సొసైటీలో అనేక అక్రమాలకు సెక్రటరీ పాల్పడినట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. నిరక్షరాస్యులైన రైతులను సంఘం వద్దకు రాకుండా కింది స్థాయి సిబ్బందితో రైతుల ఇళ్లకు రంగు రంగుల తమ చిట్టాలను పంపించి సంతకాలు తీసుకుని రైతులను భారీ అప్పుల్లోకి నెట్టిన మహోన్నతమైన ఘనత సెక్రటరీకి చెందుతుందని రైతులు ఒకరికొకరు చెప్పుకుంటూ బాధను వెలిబుచ్చుతున్నారు. సంఘంలో 1200 మంది ఖాతాదారులు ఉండగా వాయిలసింగారం గ్రామానికి చెందిన 170 మంది ఖాతాదారులు చెల్లించి విడుదల డాక్యుమెంట్లు కలిగి ఉన్నప్పటికీ రుణం ఉన్నట్లు నోటీసులు జారీ చేయడంతో రైతులు తమ గోడును వెలిబుచ్చుతున్నారు. కంచే చేను మేస్తే అన్న సామెతతో పటేల్ పట్వారీ నా పట్టు అన్న విధంగా గత సీఈవో, ఉన్నతాధికారుల అండతో అక్రమాలకు తెర లేపారని, అరుగురు పాలకమండలి ఛైర్మన్, డైరెక్టర్లు, సెక్రటరీ యొక్క అవినీతిని అరికట్టడంలో విఫలమయ్యారని చర్చించుకుంటున్నారు. సంఘంలోని ఖాతాదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో రైతుల రుణాలు రోజుకు రెట్టింపు కావడంతో సెక్రటరీ అక్రమాలు రైతుల పాలిట శాపంగా మారిందని పలువురు డైరెక్టర్లు చెబుతున్నారు. వాయిలసింగారం గ్రామానికి చెందిన పలువురు రైతులు విడుదల డాక్యుమెంట్లు కలిగి ఉన్నప్పటికీ వారి రుణాలను రెన్యువల్ చేసి నోటీసులు జారీ చేశారని సింగారం గ్రామానికి చెందిన మహిళా రైతు చుండూరు బేబీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం 2008 నుండి 2012 వరకు సంఘంలో తన పేరిట అప్పు నెంబర్ 419తో రూ. 44 వేలు, అప్పు నెంబర్ 879 పేరున రూ. 67,500 ఉందని తెలిపారు. 2012 వేసవి కాలంలో తన భూమిని వేరే వ్యక్తికి విక్రయించగా రిజిస్ట్రేషన్ నిమిత్తం సంఘం యొక్క బాకీ మొత్తం చెల్లించానని, కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సెక్రటరీ స్వతహాగా వచ్చి విడుదల డాక్యుమెంట్‌పై సంతకం చేసి తన భూమికి సంబంధించిన టైటిల్ డీడ్, పట్టాదార్ పాస్‌పుస్తకం తనకు ఇచ్చారని తెలిపారు. 2013లో తన పేరున బాకీని తన పేరు మీదకు మార్పు చేసుకుని మరలా అప్పు నిమిత్తం తెల్లబెల్లి సొసైటీని 2022లో ఆశ్రయించానని అప్పుడు సిబ్బంది నూతన ఖాతాను తెరవాలని తనకు సూచించారని పేర్కొన్నారు. నూతన ఖాతా ద్వారా తనకు రుణాన్ని మంజూరు చేశారని తెలిపారు. తరువాత తన పేరుతో పిఏసిఎస్ తెల్లబెల్లి నందు రూ. 1,87,539 బాకీ 2018 జూలై నుండి 2022 జూలై వరకు ఉన్నదని, మీరు చెల్లించాలని నోటీసులు జారీ చేశారని తెలిపారు. దీంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైనట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు, ఇప్పటికైనా తనకు జరిగిన అన్యాయానికి అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇట్టి విషయంపై పిఏసిఎస్ డైరెక్టర్లు మాట్లాడుతూ బాకీలు లేని వారికి బాకీలు ఉన్నట్లు నోటీసు ఇచ్చారని, 10 సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తులకు కూడా రుణమాఫీ వచ్చినప్పటికీ నూతన బకాయిల పేరుతో నోటీసులు వచ్చాయని దీనిపై సమగ్ర విచారణ చేసి గతంలో పనిచేసిన సీఈవోపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# ఆదానీ, అంబానీలకు ప్రధాని మోదీ ఊడిగం చేస్తున్నారు

**-బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు ధ్వజం**



***ములకలపల్లి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :*** ఆదానీ, అంబానీ వంటి కార్పోరేట్ దిగ్గజాలకు దేశప్రధాని నరేంద్రమోదీ ఊడిగం చేస్తూ బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు ధ్వజమెత్తారు. శుక్రవారం మండలకేంద్రమైన ములకలపల్లిలో శుక్రవారం జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు చెందాల్సిన జాతీయ సంపదను కార్పోరేట్లకు కట్టబెడుతూ దేశం దివాళా తీసే పరిస్థితికి మోడీ పాలన దిగజారిందన్నారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కార్పోరేట్ల చెప్పుచేతల్లో ఉన్న మోడీని రానున్న కాలంలో ప్రజలు గద్దె దింపేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధిహామీ పథకానికి భారీ కోతలు పెడుతూ నిర్వీర్యం చేసే కుట్రలకు తెరలేపారని, ఈ పథకానికి రూ.2.68లక్షల వేల కోట్లు డిమాండ్ ఉండగా కేవలం 68వేల కోట్లను మాత్రమే కేటాయించి పేదల కడుపు కొట్టారని, ఆహార సబ్సిడీ ఎరువుల సబ్సిడీని ఎత్తివేసి రైతులను రోడ్డుపాలు చేసే చర్యలకు పూనుకున్నారని మండిపడ్డారు. నల్లచట్టాలు రద్దు చేస్తున్నామని ప్రకటించడం మోడీ దొడ్డిదారిన వాటిని అమలుచేస్తున్నారని, విద్యుత్ రంగాన్ని ప్రయివేటువరం చేసేందుకు పావులు కదుపుతున్నారని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేసేందుకు బీజేపీ దేశాన్ని ప్రమాదంలోకి నెట్టేసే ప్రయత్నం చేస్తుందన్నారు. నరాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నరసయ్య, గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, సారయ్య, లక్ష్మీకుమారి, వెంకటేశ్వ రరావు, సలీం, వెంకటేశ్వరరావు, రవికుమార్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, నరేంద్రకుమార్, భాస్కరరావు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ స్వామివారి సేవలో గవర్నర్ తమిళ్‌సై సౌందర్‌రాజన్

**(మొదటి పేజీ తరువాయి..)**

తూర్పు రాజగోపురం గుండా స్వామివారి ఆలయంలోకి దర్శనముకు వెళ్లిన గవర్నర్‌కి ఆలయ మర్యాదలతో, మంత్రోచ్ఛారణలు చేస్తూ ప్రధాన అర్చకులు నల్లంతీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు, మాధవ చార్యులు ఇతర అర్చక బృందం పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో గర్భాలయంలో స్వయంభువులను దర్శించుకుని శ్రీ స్వామివారి ముందు అష్టోత్తరం, స్వర్ణపుష్పార్చన ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ముఖమండపంలో వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహించారు. గవర్నర్‌కు తీర్థప్రసాదాలను ఇన్చార్జి ఈవో రామకృష్ణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలు అందజేశారు. గవర్నర్ వెంట ఆలయ డీఈవోలు దోర్బల భాస్కర శర్మ, ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబు, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, డిసిపి రాజేష్ చంద్ర, రాజన్‌బాబు, రమ్మోహన్, ఇతర ఆలయ అధికారులు, ఉద్యోగులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. మొదటగా ఈవో కార్యాలయం ముందు గవర్నర్‌కు పోలీసు గౌరవ వందనం అందించారు. ఉదయం 8:29 గంటలకు యాదగిరిగుట్టకు వచ్చి గవర్నర్ 9:03 గంటలకు తిరిగి హైదరాబాదు వెళ్లిపోయారు. గవర్నర్ రాక సందర్భంగా ఆలయ ఉద్యోగులు, అధికారులు, పోలీసు అధికారులు ప్రత్యేకంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అరగంట పాటు గవర్నర్ పర్యటన యాదగిరిగుట్టలో జరిగింది.

# శ్రీ లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

కలెక్టర్ గట్టు వద్ద సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు వచ్చు భక్తులకు ముఖ్యంగా త్రాగునీరు శానిటేషన్ విషయంలో తగు చర్యలు తీసుకవాలని అధికారులకు ఆదేశించారు. శ్రీ లింగమంతుల స్వామి దేవాలయాలకు వచ్చు ప్రాంతాలు చుట్టు ఫ్లవర్ డెకరేషన్, ప్లాంటేషన్ చేయాలని, దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాతరకు విదులు నిర్వహించే దేవస్థాన సిబ్బంది వివరాలను ఈఓ కుశలయను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# పాతగుట్టలో ఘనంగా శ్రీ స్వామివారి తిరుకళ్యాణోత్సవం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు శాస్త్రంగా తంతును నిర్వహించారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య స్వామి వారి అమ్మవార్ల జీలకర్ర ప్రధానమ మాంగల్య ధారణ, లంబ్రాలు, విశేష కార్యక్రమాలు జరిగాయి. స్వామివారి నామస్మరణతో ప్రాంతమంతా మార్మోగింది. ఇన్చార్జి రామకృష్ణారావు, ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన భరోసా, షీ టీమ్ భవనాన్ని పరిశీలించి వారి పనితీరుపై సమీక్ష నిర్వహించారు. మహిళల భద్రతకు తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇంచార్జి సీఐ రాజశేఖర్‌గౌడ్, భరోసా కోఆర్డినేటర్ నళిని, ఎఎస్ఐ అబెద, సిబ్బంది పాల్గొన్నారు.

# కారేపల్లిలో పోలీసు కమీషనర్ ఆకస్మిక పర్యటన

***కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3***

కారేపల్లిలో శుక్రవారం ఖమ్మం పోలీసు కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆకస్మిక పర్యటన నిర్వహించారు. పోలీసుస్టేషన్ పక్కన గల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించటంతో పాటు కారేపల్లిలో ఏర్పాటుచేసిన 24 సిసి కెమెరాలకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో రిబ్బన్ కట్ చేసారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ పాత కార్యాలయానికి పునురుద్ధరణ పనులు చేపట్టి అన్ని హంగులతో తీర్చిదిద్దారు. అనంతరం సిఐ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసిపి బస్వారెడ్డి, కారేపల్లి సిఐ ఆరీఫ్ అలీఖాన్, ఎస్ఐ రామారావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో రోడ్డు పనులు ప్రారంభం

డిండి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



డిండి పట్టణంలో 1వ వార్డులో ఎస్‌డిఏఫ్ ఎమ్మెల్యే గారి నిధులు రూ.10లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను, బిఆర్ఎస్ నాయకులు పోలం ఈశ్వరయ్యలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో డిండి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మత్స్య శాఖ అధ్యక్షులు మేకల కాశన్న,ఉపసర్పంచి నూకం వెంకటేష్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మైనారిటీ అధ్యక్షులు కలీం,మండల సహాయ కార్యదర్శి బలుముల తిరుపతయ్య,మండల అధ్యక్షులు గుర్రం సురేష్, పట్టణ యువజన అధ్యక్షులు రషీద్,నాయకులు మూడవత్ రవి, కటికర్ల కరుణాకర్, వావిల్ల సలయ్య, రామచంద్రం, పోలం కృష్ణయ్య, వేషాల కుమారస్వామి, గుద్దేటి రాజు, మేడమోని నిరంజన్, బాసిద్,ముచర్ల విజయ్, వావిల్ల తిరుపతయ్య, పోలం ఆంజనేయులు, పోలం శేఖర్, గొడుగు తిరుపతయ్య పాల్గొన్నారు.

# వరి చేను తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

### వ్యవసాయాధికారుల సూచనలు

కట్టంగూర్/డిండి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలలో వరి నాట్లు పూర్తి అయినాయని, వరి పంట చాలా చోట్లలో పిలకలదశలో ఉన్నాయని, రైతులు తమ వరి ఎర్రబడడం గమనిస్తున్నారని కట్టంగూర్, డిండి మండల వ్యవసాయాధికారులు సుంకోజు శ్రీనివాస్, హేమలతలు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈసందర్భంగా వారు వివరాలను వెల్లడిస్తూ ఈ ఎర్రబడడం ఒక కారణం కాకుండా వివిధ కారణాలవల్ల జరుగుతుందని, కాబట్టి కారణం బట్టి నివారణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గత రెండు నెలల నుండి చలి ఉండటం వల్ల ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదు కావడం వలన పైరు ఎరుపుగా మారటానికి అవకాశం ఉందని, ఈ సందర్భంలో ఉష్ణోగ్రతలు పెరిగేంతవరకు పొలములోని నీరును మారుస్తూ కొత్తనీరు పెడుతుండాలని,ఎక్కడైతే పొలంలో నీరు ఎక్కువగా నిలువ ఉండి బుడగలు వస్తున్నట్లయితే,ఆ పొలంలో నీటిని తీసివేసి పొలము పూర్తిగా ఆరిన తర్వాత తిరిగి నీరు పెట్టాలన్నారు.ఈబుడగలు సల్ఫర్ అనే ఎరువు ఎక్కువగా వాడడం వల్ల పొలంలో వస్తాయని, ఇలాంటి పరిస్థితులలో వరి పొలంలో రైతులు 20.20.0.13 ఎరువులు వాడకుండా 14.35.14 లేదా డిఏపి వంటి కాంప్లెక్స్ లు వాడుకోవాలన్నారు. వరి పొలానికి నేల అనువుగా లేనిచోట పైరుకు సూక్ష్మ పోషకాలు అందక పైరు ఎర్రబడుతుందని, కావున రైతులు ఈ దశలో 13.0.45 అనే ఎరువును ఒక లీటర్ నీటికి ఐదు గ్రాములు చొప్పున, ఫార్ములా 4అనే మందును రెండు గ్రాములు ఒకలీటర్‌కి చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. వరి పిలకల మీద తుప్పు మరకలు కనిపించినట్లయితే అది జింక్ లోపంగా గమనించి జింక్ సల్ఫేట్ అనే మందును రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. కొన్ని వరి పొలాలలో అగ్గి తెగులు ప్రారంభ దశలో కనిపిస్తుందన్నారు. కండె ఆకారంలో మచ్చలు ఆకుల మీద గమనించినట్లయితే అది అగ్గి తెగులుగా గమనించి ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున స్ప్రే చేయాలన్నారు. వరి పొలాలలో కాండము తొలుచు పురుగును గమనించినట్లయితే కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి అనే మందును రెండు గ్రాములు ఒక లీటరు చొప్పున లేదా క్లోరంట్రి నిలిప్రోలు 18.5 ఎస్‌పి 0.3 గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి స్ప్రే చేయాల్సిందిగా శ్రీనివాస్ సూచించారు. రైతులు తమ వరి పొలంలో ఎలాంటి చీడపీడలను గమనించిన వెంటనే తమ పరిధిలోని రైతు వేదికలలోని వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి నివారణ చర్యలను పొందాలని వ్యవసాయాధికారులు రైతులకు సూచించారు.

## మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

కట్టంగూర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన చౌగోని శంకర్,సంధ్యలు నిరుపేద కుటుంబానికి చెందినవారు. వీరికి రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి.శంకర్ బొంగుల బట్టీలో కూలీపనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నారు. అయితే శంకర్‌కు లివర్ ఇన్ఫెక్షన్ అవ్వడంతో గురువారం నకిరేకల్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. పరిస్థితి సీరియస్‌గా ఉందని హైదరాబాద్ పెద్ద హాస్పిటల్ తీసుకెళ్లాలని డాక్టర్స్ తెలియజేశారు. ఆరోగ్యశ్రీ లో ఇంతక ముందు చికిత్స చేయించుకోవడంతో ఇప్పుడు అందులో చికిత్స చేయించలేని పరిస్థితి. డబ్బులేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఈ రోజు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు నకిరేకల్ హాస్పిటల్ వెళ్లి వీరికి రూ.11,111ల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, గుండ్ల సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్య లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



వేద అకాడమివారు నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ రైటింగ్ రాష్ట్ర స్థాయి కాంపిటీషన్‌లో స్థానిక న్యూవిజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బహుమతులను గెల్చుకున్నారు. 9వ తరగతికి చెందిన బి.మేఘన, 8వ తరగతికి చెందిన ఎస్.శ్రావణి, ఐదవ తరగతికి చెందిన కె.లిఖిత రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా వారికి రూ.2500ల నగదు బహుమతితోపాటు షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అదేవిధంగా వివిధ తరగతులు విభాగంలో పదిమంది విద్యార్థులు బహుమతులను సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు.

## దళిత బంధు లబ్ధిదారుల యూనిట్లను పరిశీలించిన ఈడి


మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండల కేంద్రంలోని దళిత బంధు లబ్ధిదారులు ఏర్పాటు చేసిన యూనిట్లను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్ శుక్రవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని లబ్ధిదారులు గుంటి ఐలయ్య, పెదిపెల్లి యాదగిరి, కురేల్ల కుమారస్వామి యూనిట్లను పరిశీలించి, వారు నిర్వహిస్తున్న షాపులను పరిశీలించారు. అనంతరం ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుని మంచి లభాలను గణించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వ సంక్షేమని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పరిషత్ సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులుగా బోయిని చంద్రమౌళి

దేవరకొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



మాలమహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా డిండి మండలం బొల్లనపల్లి గ్రామానికి చెందిన బోయిని చంద్రమౌళి ఎన్నిక య్యారు. శుక్రవారం నియోజకవర్గ మాల మహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి పాల్గొని నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మాలల ఐక్యత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అధ్యక్ష పదవికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, దేవరకొండ, నియోజకవర్గం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాలు, మహిళ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్, ఎకుల రాజారావు, భయ్యా వెంకటయ్య ఉన్నారు.

# విశిష్ట సేవలకు అతిథి పురస్కారం

### పామునుగుండ్ల దంపతులకు దక్కిన అరుదైన గౌరవం

కట్టంగూర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న దంపతులకు అరుదైన గౌరవం దక్కింది. మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన మీలా విజయ్‌కుమార్ జ్యోతి దంపతులు కరోనా సమయం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ తమవంతుగా సామాజిక సేవ కార్యక్రమాలను చేస్తూ ఉన్నారు. కట్టంగూరు మండలంలో మీలా రామనారాయణ మణెమ్మల జ్ఞాపకార్థం స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వీరు పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, నోటు పుస్తకాలను, పెన్నులను, స్కూల్ బాగ్‌లు, స్పోర్ట్స్ డ్రెస్సెస్ ఇవ్వడంతో పాటు స్టడీ మెటీరియల్ కూడా అందించారు.పారిశుద్ధ్యకార్మికులకు,ప్రజలకు,పేదలకు పలురకాల సేవలను అందించడంతోపాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు.అదేవిధంగా వీరు సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న మీలా విజయకుమార్ జ్యోతి దంపతులు అంతర్జాతీయ జీవన జ్యోతి అవార్డుకు ఎంపికయ్యారు.వీరికి జనవరి 30న గల్ఫ్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుబాయ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ మిర్యాల వరప్రసాద్ ఆధ్వర్యంలో దంపతులను ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు.ఈసందర్భంగా విజయ్‌కుమార్ జ్యోతి దంపతులు మాట్లాడుతూ ఈఅవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని సంతోషం వ్యక్తంచేస్తూ మరింత ఉత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ మరింత ముందుకు వెళ్తామన్నారు.ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలంగాణ ప్రజలు పాల్గొని విజయకుమార్ జ్యోతి దంపతులను అభినందించారు.



# అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలు వేలాది మందిగా ఉన్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగంతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్‌తో సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతీ యువకులకు




ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ రమేష్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కాసాని కిషోర్, భీమయ్య, శరబంధరెడ్డి, ఏసోబు, శ్రీనివాస్, సంగమయ్య, గంటా నాగరాజు, మన్యం లింగయ్య, కాటయ్య, సైదులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నా

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*




ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపులో భాగంగా సీఐటీయు ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని వృద్ధాప్య వితంతు పెన్షన్ ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా శుక్రవారం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ పద్మకు వినతి పత్రాన్ని అందించి సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని ఇంటి స్థలం లేని అర్హులైన పేదలకు 120 గజాల ఇంటి స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇవ్వాలని అట్టి ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని అదే విధంగా వృద్ధాప్య వితంతు పించన్లను పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే ఇవ్వాలని చీదెల్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి నేటికి పంచకపోవడంతో నిరుపేదలు తీవ్రం ఇబ్బందులు గురవుతున్నారు. తక్షణమే డబల్ బెడ్ రూం పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న వివిధ రంగాల కార్మికులు జగపతి, మామిడి సాయి, కిషన్, పాండు, మంగ్య, చిన్ని, కోటయ్య, నాగేష్, వేణు, సైదా, తరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు రూ.5 లక్షలు ఇవ్వాలి

*నాంపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు, ఇంటి స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలు వేలాది మందిగా ఉన్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగంతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్‌తో సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కొమ్ము లక్ష్మయ్య, పగిళ్ల యాదయ్య, గాదెపాక మరియమ్మ, ఏదుల్ల వెంకట్, ఈరమ్మ, సులోచన, లక్ష్మమ్మ, రమణమ్మ, పార్వతమ్మ, మహేశ్వరం అనిల్, కామిశెట్టి శ్రీకాంత్, జిల్లాల మహేష్, మద్దెల గీత, కాశిమల్ల రజిత, వనజ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మల్లయ్య మృతికి సీపీఎం నాయకుల నివాళి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మండల గౌరవాధ్యక్షుడు కంపె మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్పీటీసీ పామనగుల్ల అచ్చాలు శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య గ్రామ సర్పంచ్‌గా, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల గౌరవాధ్యక్షుడిగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నూనె వెంకటస్వామి, చికిలంమెట్ల అశోక్, శేపూరి యాదయ్య, పజ్జూరి అజయ్‌రెడ్డి, భిక్షపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లులు ఇవ్వాలి

*చిట్యాల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలు వేలాది మందిగా ఉన్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాల్లో పూర్తి అయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వె ంటనే పంపిణీ చేయాలన్నారు. మండలంలోని నేరడ, ఉరుమడ్ల, వట్టిమర్తి, చిన్నకాపర్తి, తాళ్లవెల్లంల గ్రామాల్లో పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో ఇళ్ల పట్టాలు చేసి పేదలకు అందజేయాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న పేద కుటుంబాల వారికి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట సరోజ, నారబోయిన శ్రీనివాస్, మెట్టు నరసింహ, కల్లూరి కుమారస్వామి, లోడె విష్ణుమూర్తి, జోగు లక్ష్మయ్య,




పంది నరేష్, పాల లక్ష్మయ్య, కోనేటి యాదయ్య, యల్లం వీరయ్య, శ్రీనివాస్, శ్రీదేవి, నాగమ్మ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావాలంటీర్ సుధాకర్‌కు వేతన సాయం అందజేత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సుంకరి సుధాకర్ విద్యావాలంటీర్‌గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాడు. ప్రభుత్వం నుండి వేతనాలు అందకపోవడంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇటీవల రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆయన తనయుడు అమిత్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో సుధాకర్‌కు రూ. 25 వేలు వేతన సాయాన్ని అమిత్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, కార్యదర్శి భిక్షం, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, వెంకటేష్, రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మల్లయ్య సేవలు చిరస్మరణీయం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కంప మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో వారు పాల్గొని పాడె మోశారు. కాంగ్రెస్ పార్టీకి, సర్పంచ్‌గా గ్రామానికి మల్లయ్య చేసిన సేవలు చిర స్మరణీయమని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో చికిలంమెట్ల సైదులు, జోగు చంద్రమౌళి, షేక్ సలీం, భిక్షం, వినయ్‌వర్మ, నల్లబెల్లి హరి కుమార్, మహ్మద్ యూసుఫ్, వంటెపాక సతీష్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన ముదుదుడ్ల శ్రీనివాస్, ఐతరాజు శంకరయ్యలు ఇటీవల మృతి చెందారు. గురువారం రాత్రి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి గ్రామంలోని మృతుల నివాసాలకు వేర్వేరుగా వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీనివాస్ కుటుంబానికి రూ. 10 వేలు, శంకరయ్య కుటుంబానికి రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపిటిసి గొలనుకొండ దశరథ, నాయకులు ఉప్పికళ్ల నాగరాజు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

మర్రిగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు, ఇంటి స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలు వేలాది మందిగా ఉన్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగంతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్దాప్య పెన్షన్‌తో సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, పెరుమాండ్ల మంజుల, సునీత, ఊరిపక్క వెంకటయ్య, ఎడ్ల నరసింహ, బుయ్యని రాధిక, జంపాల రాఘవేంద్ర, గిరి, చిన్న యాదమ్మ, గుయ్యని రాధి, ఎడ్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలి

చండూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని మంచికంటి యాదగిరి జూనియర్ కళాశాలకు ట్రస్టు నుండి ఆర్థిక వ్యవహారాలు నిలిచిపోయాయని, దీంతో కళాశాలను మూసివేసే ప్రయత్నం జరుగుతుందని కళాశాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద విద్యార్థులకు భరోసా కల్పించాలని కోరుతూ శుక్రవారం ఆయన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలో వేల మంది విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకున్నారని, ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. నేడు అటువంటి కళాశాలకు ట్రస్టు నుండి ఆర్థిక లావాదేవీలు నిలిచిపోవడం వలన ఉచిత విద్యను కొనసాగించడానికి మేనేజ్‌మెంట్ ఇబ్బంది పడి కళాశాలను తీసివేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. దీంతో మునుగోడు, చండూరు మండలాల నుండి వందలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి దాపురించిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడిగల కళమ్మ, బొమ్మల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నడిగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం శుక్రవారం నిర్వహించారు. 48 గేదెలు, ఆవులు 30 దూడలకు చికిత్సలు అందించారు. ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి అఖిల మాట్లాడుతూ రైతులు గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను ఉపయోగించుకోవాలన్నారు. పశువులకు చికిత్సలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, సిబ్బంది నర్సింహారావు, రాహుల్, రమణ, రామకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



విద్యార్థులు లక్ష్యసాధన కోసం పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో శుక్రవారం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులకు ఆయన రూపొందించిన భవిష్యత్ ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. పదవ తరగతి పాస్ అయినప్పటి నుండి ఏ కోర్సులో చేరాలి? ఎందులో చేరితో అవకాశాలు ఎలా ఉంటాయి? ఏ కోర్సు కష్టంగా ఉంటుంది, జీవితంలో త్వరగా స్థిరపడవచ్చు ఇలా ఎన్నో ప్రశ్నలు మనలనే కాకుండా మన తల్లిదండ్రులకు కూడా ఎదురవుతుంటాయి. ఈ నేపథ్యంలో 10వ తరగతి తరువాత అందుబాటులో ఉన్న అవకాశాలపై ఈ పుస్తకాన్ని ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. చదువుల్లో రాణించాలంటే పోటీతత్వాన్ని అలవర్చుకుని లక్ష్యాన్ని ఏర్పర్చుకుని దానికి అనుగుణంగా సాధన చేస్తూ ముందుకు సాగితే విజయం వరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు యాదయ్య, రామకృష్ణ, మధు, సూర్యప్రకాష్, రాజు, నీరజ, అరుణకుమారి, ఎస్ఎంసి చైర్మన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో మాడెం పెంటయ్య మృతి

### గ్రామంలో నెలకొన్న విషాదఛాయలు

మర్రిగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎరుగండ్లపల్లి గ్రామానికి చెందిన మాడెం పెంటయ్య(51) ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో మృతి చెందాడు. గ్రామ సర్పంచ్ మాడెం శాంతమ్మ భర్త వెంకటయ్య సోదరుడు, వనసంరక్షణ సమితి సభ్యులు, గతంలో ఆదర్శ రైతుగా వ్యవహరించిన రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి నివాళులు

## 5న అఖిల బంజారా సేవా సంఘం ఎన్నిక

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఈ నెల 5న పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో అఖిల బంజారా సేవా సంఘం నల్లగొండ శాఖ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనావత్ ధన్‌సింగ్ నాయక్ తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ నేటికి రద్దు చేసుకుంటూ నూతన కార్యవర్గం ఏర్పాటుకు రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా ఇండియా బంజారా సేవా సంఘం రాంచందర్‌నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న గిరిజన ఉద్యోగ సంఘం, మేధావులు, వివిధ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ప్రవీణ్‌నాయక్, లచ్చునాయక్, నాగరాజు నాయక్, సగేష్ నాయక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి

చండూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మునుగోడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల చండూరు, మునుగోడు, గట్టుప్పల్, చిట్యాల మండలాల పరిధిలోని 14-18 సంవత్సరాల వయస్సు గల బాలికలకు మునుగోడు మహిళా ప్రాంగణంలో ఉచితంగా టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఐసిడిఎస్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు అంగన్‌వాడీ టీచర్‌ల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9848614028 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఆయుష్మాన్‌భవ హెల్త్ కార్డులను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ప్రధాని మోదీ పేదలకు హాస్పిటల్‌లో వైద్య ఖర్చులకు రూ. 5 లక్షల ఉచిత ఆరోగ్య భీమా ఆయుష్మాన్‌భవ పథకం ప్రవేశపెట్టినందున ఆయుష్మాన్‌భవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్ పేర్కొన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటుగా రేషన్ కార్డులో ఉన్న పేర్లు గల కుటుంబ సభ్యులు ఆయుష్మాన్‌భవ హెల్త్ కార్డులను పొందాలన్నారు.

## ప్రయోజనల కోసం దళిత జాతిని తాకట్టుపెట్టొద్దు

మోత్కూరు, ప్రభాతవార్త :

దళిత బహుజనులు ఎవరూ ప్రయోజనల కోసం తమ జాతిని, ఆత్మ గౌరవనిన తాకట్టు పెట్టవద్దని తెలంగాణ పీసీసీ ఎస్‌సీసీ సెల్ అధ్యక్షుడు నాగారిగారిప్రితమ్ అన్నారు. శుక్రవారం ఆయన మోత్కూరులోని విలేకర్లతో మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడి చేయడం కోసం మోత్కూరు మున్సిపల్ చైర్మన్ భర్త తీపిరెడ్డి మేఘారెడ్డి దళిత జాతిని అడ్డం పెట్టుకుని పాత్రికేయుడు అవిశెట్టి యాదగిరిపై దాడి చేయించడం సరైనది కాదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిర్భయంగా వార్తలు రాసే అధికారం



పాత్రికేయులకు ఉంటుందని, వార్తలను ఖండించాలి తప్ప దళితులకు దళిత బంధు ఆశపెట్టి భౌతిక దాడులకు ఉసిగొల్పడం మేఘరెడ్డికి సమాము కాదని విమర్శించారు. దళిత జాతి బిడ్డలు కూడా మానవత్వంగా ఆలోచించి అగ్రకులాల మాటలు నమ్మకుండా మానవత్వంగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. పాత్రిక విలేకరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామపంచాయితీ వద్ద కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వాన్ని నిర్మూలించేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బొల్లక సైదమ్మ, ఎంపీటీసీ దరావత్ నాగునాయక్, కంటి వెలుగు డాక్టర్ వాసు, హెచ్ఈఓ శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగయ్య, వైద్య సిబ్బంది, వెంకటరమణ, వీరమ్మ, దుర్గ భవాన్ని తదితరులు పాల్గొన్నారు.



# తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని, నిర్మాణమైన డబుల్ బెడ్ రూం ఇళ్ల వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి తహాశీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. పెద్దపల్లి మండల పరిధిలోని అర్హులైన పేదలందరూ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇండ్లు అని చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెద్దపల్లిలో కిరాయి ఇండ్లలో నివాసముంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్లు వస్తాయని ఆశతో ఎదురు చూస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ఆశతో ఓట్లు వేసిన ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పేదలందరూ ఐక్యంగా పోరాటాలక సిద్ధం కావాలని, ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేసి, ప్రజలందరూ వ్యక్తిగత దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు జి.జ్యోతి, కల్లెపల్లి అశోక్, సీపల్లి రవీందర్, ఎస్.దిలీప్, మోదుంపల్లి శ్రావణ్, మల్లారపు కొమురయ్య, జె.ప్రశాంత్, టి.జ్యోతి, నవీన్, సురేష్, వెంకటస్వామి తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్ అందజేసిన సింగిల్ విండో చైర్మన్ గోపు

ఎలిగేడు,ప్రభాతవార్త :



తాను విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు ఏదో చేయాలనే సంకల్పం శుక్రవారం నెరవేరింది. ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన గోపు విజయభాస్కర్ రెడ్డి ఎలిగేడు సింగిల్ విండో చైర్మెన్ గా పదవిలో ఉన్నారు. పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు తన తండ్రి స్వర్గీయ గోపు నారాయణరెడ్డి స్మారకార్థం 2000 విలువగల ప్రొకెక్టర్ను అందించి పాఠశాల విద్యార్థులకు సులభంగా విద్యను అందించేందుకు చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా గోపు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి గోపు నారాయణరెడ్డి స్మారకార్థం ప్రొజెక్టర్ను అందించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధిలో నా భాగస్వామ్యం ఉందని గతంలో పాఠశాల అదనపు గదుల నిర్మాణంలో తన భాగస్వామ్యం ఉందని గుర్తు చేసుకున్నారు. దాతలు ముందుకు వస్తే గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్ అందించిన గోపు విజయభాస్కర్ రెడ్డిని పలువురు అభినందించారు. పాఠశాల సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తంగేళ్ల స్వప్నకుమార్ యాదవ్, స్పెషల్ ఆఫీసర్ తిరుపతిరావు,తహసీల్దార్ నాగరాజమ్మ, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎ ఒపీఓ అనిల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కే.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎలిగేడు సుల్తాన్‌పూర్ ప్రధానోపాధ్యాయులు గుజ్జుల జీవన్‌రెడ్డి, సుదర్శన్,ప్రభాకర్‌రావు,భాస్కర్,ఎస్ఎంసి చైర్మెన్ పోలు దాసరి శ్రీలత, నాయకులు మోహన్‌రావు,మండిగ రాజనరసయ్య,శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ,రాకేల్‌దేవ్‌పల్లి సర్పంచి గోపు విజేందర్‌రెడ్డి, కల్వల మల్లయ్య,కల్వల భాస్కర్,ఉపాధ్యాయులు భవాని, సుభాషినిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, ఏఎంసి మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏశ తిరుపతి, సర్పంచులు కటకం మల్లేశం, పండుగ తిరుపతి, లచ్చయ్య, సుమన్, యామ తిరుపతి, ఉపసర్పంచ్ మధు, గ్రామశాఖ అధ్యక్షులు లచ్చిరెడ్డి, అనిల్, శంకర్, యూత్ నాయకులు నరేష్, మహేష్, వంశీ, సాయి పాల్గొన్నారు.

## కెసిఆర్ సేవా దళం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా క్రికెట్ టోర్నీ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కెసిఆర్ సేవా దళం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం అయ్యింది. హైదరాబాద్‌లోని ఎల్‌బిస్టేడియంలో ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ ఐడిసి చైర్మన్ వేణుగోపాల చారి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్, ఆర్‌టిఐ కమీషనర్ మహమ్మద్ అమీర్‌లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఈ పోటీలను శుక్రవారం నుంచి ఈ నెల 16 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ టోర్నీలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 200 టీములు పాల్గొంటున్నాయని తెలిపారు. గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండోబహుమతిగా 50వేల రూపాయలను అందిస్తామని తెలిపారు.

## మల్యాల గ్రామ సెస్ ప్రతినిధి సభ్యుల ఎన్నిక

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామ సెస్ ప్రాతినిధి సభ్యులుగా మర్రి హనా మ్రండ్లు, పడిగెల కొండయ్యలు ఎన్నికయ్యారు. శుక్రవారం మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సెస్ ప్రాతినిధి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెస్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ ప్రసవంతి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు 67వ జన్మదినాన్ని పురస్కరించుకొని వేములవాడ వాకర్స్ క్లబ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి గోస్కుల రవి, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు లాయక్ పాషాలు మాట్లాడుతూ రాజరాజేశ్వరస్వామి వారి ఆశీస్సులతో ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పంపరి శంకర్, శ్రీరాముల శ్రీధర్, ఎడ్ల చంద్రశేఖర్, నాయకులు గోస్కుల కరుణాకర్, గోస్కుల ప్రభాకర్, దొంతి రాజేందర్, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో ఎమ్మెల్యే రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

### -వృద్ధులకు దుస్తుల పంపిణీ చేసిన సర్పంచ్ సంతోష్

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్‌బాబు 67వ జన్మదిన వేడుకలను సర్పంచ్ మంతెన సంతోష్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో వృద్ధుల సమక్షంలో ఎమ్మెల్యే రమేష్‌బాబుతో కూడి చిత్ర పటం ఉన్న కేక్‌ను సర్పంచ్ సంతోష్ కట్ చేశారు. కేక్‌తో పాటు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు ఈ ప్రాంతానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. అందుకే ఈ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే రమేష్‌బాబు వెంట ఉన్నారని అన్నారు.ఇలాంటి పుట్టిన రోజుల వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వంద మంది వృద్ధులకు చీరలు,దోవతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట

### -జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ

### -ఎగ్లాస్‌పూర్‌లో పెద్దమ్మ-పెద్దిరాజుల కల్యాణ మహోత్సవ వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో పెద్దమ్మ-పెద్దిరాజుల కల్యాణ మహోత్సవ వేడుకలు,విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అమ్మవారి కల్యాణ మహోత్సవ వేడుకలను పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వచనం చేశారు. ఆమె వెంట ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్‌లు దండు ఎల్లవ్వ, సంతోష్, ఎంపీటీసీ చారీ, నాయకులు ఎల్లయ్య, చక్రపాణి, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో తాతమ్మ మైసమ్మ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. పురాతన విగ్రహాల స్థానంలో గ్రామస్తుల సహకారంతో నూతన శిలా విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా భక్తులు తాతమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు పులి సత్యం, సిర్రం తిరుపతి, మేడిశెట్టి రాజయ్య, పోతరాజు దేవరాజు, పోతరాజు రెడ్డి, పోతరాజు రవి, మర్రి లక్ష్మణ్, పెరిక సంఘం అధ్యక్షులు మార్త మల్లేశం, వివిధ కుల సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడుగుంట్లపాలెం వాసికి డాక్టరేట్

**పాలకవీడు, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని గుడుగుంట్లపాలెం గ్రామానికి చెందిన నంద్యాల భూపాల్‌రెడ్డికి డాక్టరేట్ పట్టా రావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు శుక్రవారం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎలక్టోరల్ ప్రాసెస్ ఇన్ ఇండియా ఏ కేస్ స్టడీ నల్లగొండ ఎలెవంత్ లెజిస్లేటివ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రాజనీతిశాస్త్ర విభాగంలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ వరించింది. విశ్వవిద్యాలయం ఆచార్యులు కొమ్మెర తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో ఈ పరిశోధనను చేశారు. నంద్యాల భూపాల్‌రెడ్డి ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని టీసాట్ నెట్‌వర్క్ ఛానెల్‌లో ప్రోగ్రాం ప్రొడ్యూసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అత్యున్నత చదువులు చదివి డాక్టరేట్ పట్టా అందుకున్న తన కుమారుడి ఆశయం నెరవేరినందుకు తండ్రి నంద్యాల మట్టారెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ గుడి వార్షికోత్సవ వేడుకలు

**పాలకవీడు, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



మండలంలోని బెట్టెతండాలో ముత్యాలమ్మ గుడి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం గ్రామ సర్పంచ్ మాలోతు మోతీలాల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోదాడ విద్యుత్‌శాఖలో సబ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బాండావత్ మోతీరాం ఆయన సతీమణి మంజుల గత ఏడాది ముత్యాలమ్మ గుడి నిర్మించారు. ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలందరూ బోనమెత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చారు. మేళ్లచెరువుకు చెందిన ప్రముఖ పురోహితులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత మోతీరాం మంజుల దంపతులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. వార్షికోత్సవ వేడుకల్లో వార్డు సభ్యులు మాలోతు హతీరామ్, ధీరావత్ రవి, ధీరావత్ అరుణ, నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర ఎరువుల యాజమాన్యంపై అవగాహన

**నడిగూడెం, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



వరి పంట సాగులో సమగ్ర పురుగుల, తెగుళ్ల, ఎరువుల యాజమాన్యంపై శుక్రవారం మండలంలోని కరివిరాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. కోదాడ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు తంగెళ్ల వాసు, మండల వ్యవసాయాధికారి రాజగోపాల్‌రావు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సూచనలిచ్చారు. వాతావరణ పరిస్థితులను గుర్తించి యూరియా, ఎరువులు తగిన మోతాదులో వాడాలని పేర్కొన్నారు. తెగుళ్ల నివారణకు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు. విచక్షణారహితంగా మందులు పిచికారీ చేస్తే దిగుబడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈవో రేష్మ, రైతులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక జాతరలు

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



ప్రజలందరూ ఐకమత్యంగా, స్నేహపూర్వకంగా కలిసి జీవించేందుకు జాతరలు ఎంతో ఉపయోగ పడతాయని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న లింగమంతుల స్వామి జాతర సందర్భంగా జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు ప్రదర్శన రెండవ రోజు నాలుగు పళ్ల విభాగం పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలు, పండుగలు, పర్వదినాలు అన్నీ మన పూర్వీకుల నుండి వస్తున్న వరంపరను సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుంచుకుని కొనసాగించేందుకు ఇటువంటి ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రజలందరూ కలిసి స్నేహపూర్వకంగా ఐకమత్యంతో జీవించేందుకు జాతరలు దోహదపడతాయన్నారు. కోదాడలో తొలిసారిగా లింగమంతులస్వామి జాతర, జాతీయ స్థాయి ఉత్సవాలు ఉత్సవాలు జరుపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీ షనర్ మహేశ్వర్‌రెడ్డి, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు, దేవాలయ కమిటీ సభ్యులు ఈదుల కృష్ణయ్యయాదవ్, కార్య దర్శి కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, ఆలయ చైర్మన్ పిన్న బోయిన శ్రీను, గుండెల సూర్య నారాయణ, మాదాల ఉపేందర్, వేనేపల్లి శ్రీనివాసరావు, వేనేపల్లి సతీష్, వెంపటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ కంటి వెలుగు శిబిరానికి విచ్చేసి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. సంపూర్ణ అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశంలో ఇతర ఏ రాష్ట్రంలో కూడా తెలంగాణ మాదిరి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. మానవ శరీరంలో అతి ముఖ్యమైన భాగం ఏదైనా ఉందంటే అవి మన కళ్లు అన్నారు. కంటి చూపడం తగ్గడంలో నిర్లక్ష్యం వహిస్తూ వారి కంటి చూపు పూర్తిగా కోల్పోతున్న వారిని చైతన్యపరుస్తే వారికి పూర్తి స్థాయిలో కంటి చూపు తిరిగి పొందే విధంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవీ వెంకటేశ్వర్లు, కొంపల్లి వీరబాబు, గన్నా నర్సింహరావు, చిర్ర శ్రీనివాస్, మునగలేటి వీరబాబు, వనన మహేశ్వరి, మండవ చిన్నసైదయ్య, అమరగాని వీరభద్రం, తొండల లింగయ్య, అమరగాని సోమయ్య, దొంగరి సత్యనారాయణ, పల్లె శ్రీరాములు, కుడుముల వీరయ్య, బెల్లంకొండ లింగయ్య, పంచాయితీ కార్యదర్శి దొంగరి సైదులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, విబికెలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఆర్డీవోకు వినతి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ స్వచ్ఛంద సేవా సంస్థ అనాథ విద్యార్థి గృహానికి దాతల సహకారంతో భవనం నిర్మించ తలచినందున రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శనగల జగన్‌మోహన్ ఆశ్రమ సిబ్బందితో కలిసి శుక్రవారం ఆర్డీవో కిషోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా అనాథ వికలాంగుల పిల్లలకు నిర్విరామంగా సేవలందిస్తున్నామని, స్వంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద మనసుతో ప్రభుత్వం రెండు ఎకరాల భూమి కేటాయించి అనాథ పిల్లలు, వికలాంగులకు అండగా నిలవాలని వారిని కోరారు.

## విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

**మునగాల, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి సహకారంతో రెండు జతల యూనిఫామ్‌ను శుక్రవారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ఎస్పీ కోటిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, ప్రజా ప్రతి నిధులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

**నడిగూడెం, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



ఉత్తమ తహసీల్దార్, ఎ ంపిడీవోల అవార్డు గ్రహీతలు నాగేశ్వరరావు, ఎర్రయ్యలను శుక్రవారం మండలంలోని ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ మండల అభివృద్ధిలో వారు చేసిన కృషి ఫలితంగా అవార్డులు వచ్చాయన్నారు. వారు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, సర్పంచ్‌లు దొడ్డి మానస నర్సింహారావు, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, వీరస్వామి, స్వరూప, గద్దం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, అనసూర్యమ్మ, బాణాల నాగరాజు, బెల్లంకొండ హనుమయ్య, ఉపసర్పంచ్ నసీమా తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి రూ. 25 వేలు విరాళం

**నడిగూడెం, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



స్థానిక శ్రీ షిర్డి సాయి బాబా మందిరంలో భోజన శాల నిర్మాణానికి గాను దాత ముందుకొచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెం గ్రామానికి చెందిన చింతల పాటి నర్సింహారావు, ప్రమీల దంపతులు రూ. 25 వేలు శుక్రవారం విరాళంగా అందజేశారు. దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండవ వెంకటేశ్వర్‌రావు, అనంతుల కృష్ణయ్య, మహేష్, భోనగిరి ఉపేందర్, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో బెదిరించి పార్టీలో చేర్చుకుంటున్నారు

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

మోతె మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారం అవాస్తవమని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మోతె మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కీసర సంతోష రెడ్డిలు విమర్శించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మోతె మాజీ ఎంపిపి లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించి పార్టీ వీడడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ లింగారెడ్డికి అన్ని విషయాల్లో పెద్దపీట వేసిందని, గౌరవించే పార్టీని వీడి గౌరవం లేని పార్టీలో చేరారని విమర్శించారు. సీనియర్ నాయకులు చందర్ రావునే పక్కన పెట్టారని, లింగారెడ్డికి రాబోయే రోజుల్లో ఆ పార్టీ అంటే ఏమిటో తెలుస్తుందన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు టిక్కెట్ రాదనే భయంతో అక్రమ అరెస్టులకు, బెదిరింపులకు పాల్పడుతూ పలు పార్టీల నాయకులను బిఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారన్నారు. శాండ్, ల్యాండ్, వైన్ వ్యాపారాల్లో భాగాలు ఇస్తామంటూ ప్రలోభాలకు గురి చేస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారని అది నిజమైన పార్టీ బలం కాదని రాబోయే ఎన్నికల్లో నిజమేమిటో



తెలుస్తుందన్నారు. ఎంపి ఉత్తమ్, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలపై ప్రెస్‌మీట్‌లు పెట్టి విమర్శించడం పరిపాటి అయిందని, కోదాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా వారు ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడే జరిగిందన్నారు. గత ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మోతె మండలానికి పాలేరు జలాలు అందిస్తానని ఇచ్చిన హామీ నాలుగేళ్ల అవుతున్నా నేటికీ అమలు కాలేదన్నారు. మునగాల, చిలుకూరు, మోతె మండలాల రైతులు పొలాలకు నీళ్ల అందక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. అధికార బలంతో పోలీస్, రెవిన్యూ వ్యవస్థను విచ్ఛిన్నం చేసి అధికారులను పార్టీ కోసం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలు బెదిరింపులకు లొంగవద్దని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అండగా ఉంటారన్నారు. అక్రమ కేసులు, అరెస్టులు, బెదిరింపులపై త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అక్రమ వ్యాపారాలు బెదిరింపులపై అధిష్టానానికి నివేదికలు అందాయన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించినట్లు కోదాడలో 50 వేల మెజార్టీ సాధించి గెలిచి తీరుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఈ సమా వేశంలో వంగవీటి రామారావు, వంప్రసాద్‌రెడ్డి, ముస్కు శ్రీనివాసరెడ్డి, లింగయ్య, పద్మ, ఆంధ్రరెడ్డి, ఎల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వేజనా ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*అనంతగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

విద్యార్థులు సర్వేజనా ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు కవితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని శాంతినగర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిఇ విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేసి మాట్లాడారు. పేదరికాన్ని జయించాలంటే ఒక్క విద్యతోనే సాధ్యమవుతుందని, విద్యార్థులందరూ పరీక్షలు సమీపిస్తున్నందున స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అదే విధంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎల్ఎన్‌రెడ్డి, ప్రసాద్‌రావు, జాఫర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, పందిరి సుజాత, సాదె లక్ష్మీనారాయణ, ప్రసాదరావు, కన్నం సాహెబ్, లక్ష్మీ నర్సింహ, స్వర్ణకుమారి, ఉష, జయ, శ్రీధర్, మంగమ్మ, విజయలక్ష్మి, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని అనంతగిరి, అమీనా బాద్, పాలవరం, త్రిపురవరం గ్రామాల్లోని పాఠశాలల్లో కూడా విద్యా ర్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.

# కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మండల పరిధిలోని దొరకుంట, యర్రవరం గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపిపి కవితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు భాధ్యత తీసుకోవాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో భాదపడే వారి భాదలు తీర్చేందుకు సీఎం కెసిఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి గ్రామాల్లో కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులు, ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ముత్తవరపు ఆంధ్రజ్యోతి రవి, వీరేపల్లి సుబ్బారావు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్లు ముత్తవరపు రమేష్, నలజాల శ్రీనివాసరావు, పాముల మస్తాన్, గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి వీరబాబు, అన్నెం అంజిరెడ్డి, రవి, జాలా శ్రీను, రాజమల్లు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియాను అరికట్టాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి మాఫియా రెచ్చిపోతుందని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి దందా జోరుగా కొనసాగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తగు చర్యలు తీసుకుని అక్రమ మట్టి తవ్వకాలు నిలువరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కనుసన్నల్లో ప్రభుత్వ స్థలాల నుండి అక్రమంగా తవ్విన మట్టిని టిప్పర్ల సహాయంతో తరలిస్తూ అక్రమార్కులు లక్షల రూపాయలు సొమ్ము చేసుకు ంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి తన అనుచరులతో లక్షల రూపాయలు స్థానిక ఎమ్మెల్యే సొమ్ము చేసుకుంటున్నాడని దుయ్యబట్టారు. ఎక్కడ వెంచర్ పెడితే అక్కడ ఎమ్మెల్యే ప్రత్యక్షమై మైనింగ్ మాఫియాను కొనసాగిస్తున్నారన్నారు. ట్రాక్టర్ మట్టిని రూ. 1000 నుండి రూ. 1200 వరకు అమ్ముతున్నారన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రవీణ్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కంభంపాటి శ్రవణ్‌కుమార్, యర్రమళ్ల నాగమణి, సాలె రామారావు, షేక్ అజహర్‌బాబా, నాగమల్ల జ్యోతి, రేష్మా, ఆశాబేగం తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

*నడిగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అత్యాధునిక డిజిటల్ భోదనతో కూడిన రూ. 20 వేలు విలువ చేసే మెటీరియల్‌ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవిత అందజేశారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, ఎంఎల్ఎన్‌రెడ్డి, మోతీలాల్, ఉమావతి, అశోక్‌గౌడ్, అక్షపతి, ప్రకాష్‌రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు సమితిక్యాలెండర్ ఆవిష్కరణ

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*

తెలంగాణ రైతబంధు సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ నెమ్మాది బిక్షం మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ రంగ అభివృద్ధిలో దేశానికే ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబందు సమితి జిల్లా డైరెక్టర్ తూముల ఇంద్రసేనారావు, ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, ఎంపీటీసీ దరావత్ నాయక్, రైతుబందు సమితి సభ్యులు దండంపల్లి దేవేందర్, రంగినేని లక్ష్మీ కాంతారావు, రంగినేని విజయ్ కుమార్, భూక్య రవీందర్, పల్లె సైదులు, వెంకటరెడ్డి, మదు, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడ్ల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

పట్టణంలో అంగరంగ వైభవంగా మొదటిసారిగా జరుగుతున్న లింగమంతులస్వామి జాతర సందర్భంగా కమిటీ సభ్యులు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన రెండవ రోజు నాలుగు పళ్ల విభాగంలో గెలుపొందిన విజేతలకు ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కలిసి నగదు బహుమతులతో పాటు మల్లన్న కానుకను అందజేశారు. కాగా ఎడ్ల పందేలలో పాల్గొన్న రైతులందరికీ ఆర్కేడ్ చైర్మన్ పందిరి రాజశేఖర్ నూతన వస్త్రాలను అందజేశారు. ప్రకాశం జిల్లాకు చెందిన పుచ్చకాయల శేషాద్రి బుల్స్ మొదటి బహుమతి రూ. 30 వేలు అందుకున్నారు. గుంటూరు జిల్లా సరిపూడి గ్రామానికి చెందిన వీధురపల్లి శ్రీనివాసరావు ద్వితీయ బహుమతిని రూ. 20 వేల నగదును పొందారు. ప్రకాశం జిల్లా గంగన్నపాలెంకు చెందిన ఉమ్మారెడ్డి శ్రీవల్లి బుల్స్ మూడవ బహుమతి రూ. 15 వేలు గెల్చుకున్నాయి. హుజూర్‌నగర్‌కు చెందిన జక్కుల వెంకటేశ్వర్లు యాదవ్ బుల్స్ నాలుగువ బహుమతి రూ. 12 వేలు, గుంటూరు జిల్లా కొండవారిపాలెంకు చెందిన జిపి చౌదరి బుల్స్ ఐదవ బహుమతి రూ. 10 వేలు, రామలక్ష్మీపురంకు చెందిన కొప్పుల సమీర్ రెడ్డి బుల్స్ ఆరవ స్థానంలో నిలిచాయి. దాతలు విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, నాయకులు ఈదుల కృష్ణయ్యయాదవ్, రోజారమణి, వేనేపల్లి శ్రీనివాసరావు, మాదాల ఉపేందర్ యాదవ్, పిన్నమనేని శ్రీనివాస్, గంధం పాండు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దర్శకుడు విశ్వనాథ్ మృతి పట్ల సంతాపం

**నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**

తెలుగు చలన చిత్ర దర్శకుడు, పద్మశ్రీ కె.విశ్వనాథ్ మృతిపట్ల నేరేడుచర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. విశ్వనాథ్ చి త్రపటానికి పూలమాల వేసిశ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, జీవన శైలిని ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేసిన ఘనత విశ్వనాథ్‌కే దక్కిందనా న్నరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, కోటిరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాలు మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ సంతాపం

**తిరుమలగిరి ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**

తిరుమలగిరి మండలంలోని కోక్యానాయక్‌తండాకు చెందిన సీనియర్ కాం గ్రెస్ కార్యకర్త బాణోతు మాలు అకాల మరణం పట్ల కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు వై.నరేష్ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మృతుడి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ తాత్కాలికంగా స్వల్ప ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో తిరుమలగిరి మండలపార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు దాచేపల్లి శేఖరయ్య, సర్పంచ్‌లు హైమావతి, రామోజి, పారమ వ్ప, ప్రేమ్ ప్రసాద్, గుండెపురి ఎంపిటిసి దారావత్ జమీలాల్, కౌన్సిలర్ భాస్కర్, మండల నాయకులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కందుకూరి విశ్వేశ్వర్, కల్యాణ్ పాల్గొన్నారు.



## కొనసాగుతున్న 'దివీస్' ఉచిత వైద్య శిబిరాలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**

దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధి కోసం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని నేలపట్ల సర్పంచ్ తౌట వేణుగోపాల్ అన్నారు. దివీస్ యాజమాన్యం నేలపట్ల గ్రామంలోని జెడ్పీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥శశిధర్ ఆధ్వర్యంలో సుమారు 164 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తడక పారిజాత మోహన్, ఉప సర్పంచ్, దివీస్ ధికారులు జి.వెంకటేశ్వర్లు, వి.వంశీకృష్ణ తదితరులున్నారు. అదే విధంగా జైకేసారం గ్రామంలో దివీస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ కె.సైదులు ప్రారంభించగా, పశువైద్య అధికారి డా॥పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో 96 ఆవులు, 163 గేదెలు, 258 మేకలకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా పశువులకు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీశైలం, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, అధికారులు ఎస్.సాయికృష్ణ, రైతులు పాడి రైతులు తదితరులున్నారు.




## విమాన గోపురం పనులను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్

**బీబీనగర్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు శుక్రవారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర ్వహించుకున్న అనంతరం విమాన గోపురం, రాజగోపురం పనులను తెలుసుకుంటూ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, యాకరి యాదగిరి, పల్లెగూడెం సర్పంచ్ సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె యాదిరెడ్డి, కృష్ణారెడ్డి, కూనోజు ఉప్పలాచారి, గొరైలు, మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు సోము రమేష్ కురుమ, బిఆర్ఎస్ నాయకులు డబ్బీకార్ రాజేశ్వర్, మడుపు రాకేష్ గ్రామస్తులు తదితరులున్నారు.

## అసైన్డ్ భూముల సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలి :

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



రాచకొండ ప్రాంతంలో నిర్వహిస్తున్న అసైన్డ్ భూముల సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. రాచకొండలో చేపడుతున్న ప్రభుత్వ-అటవీ భూముల గుర్తింపు సర్వేను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. అసైన్డ్‌మెంట్ కలిగిఉండి పట్టాదారు పాసు పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్న గిరిజన రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై నిజమైన లబ ్దిదారులను గుర్తించి సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు సుమారు 170 మంది లబ్దిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ పద్మజ, ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసరాజు, సర్వే ఎడి తదితరులున్నారు

## గట్టు జాతర ఏర్పాట్లు పరిశీలన

**హుజూర్‌నగర్ ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**

పట్టణ పరిధిలోని శ్రీసీతారామచంద్రస్వామి గట్టు జాతర సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవ ఏరా ్ట్లను పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆలయ కమిటీ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండా ఫణికుమారి, జక్కుల శంభయ్య, నాయకులు దొంతిరెడ్డి పద్మ, మీసాల కిరణ్, సోమగాని ప్రదీప్, శీలం సైదులు, నర్సింహారావు, చంటి, సాయి తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, సహస్రనామార్చనలు, పంచామృతాభిషేకములు, హారతులు, భజనలు, గుడిసేవలు, విశేషఅర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు

## తిరుమలగిరి సిపిఐ మండలశాఖ కార్యదర్శి వాసిరెడ్డి సోమిరెడ్డి మృతి

**తిరుమలగిరి ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**




సిపిఐ పార్టీ తిరుమలగిరి మండలశాఖ కార్యదర్శి వాసిరెడ్డి సోమిరెడ్డి శుక్రవారం గుండెపోటుతో మరణించాడు. వాసిరెడ్డి సోమిరెడ్డి మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, గన ్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు అనంతుల మల్లీశ ్వరి, ఎల్లెంల రాములు, ఎల్లంల యాదగిరి, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మూలగుండ్ల లక్ష్మయ్య, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీను,మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య, సిపిఐ తిరుమలగిరి మండలశాఖ కార్యదర్శి ఎం.డి.ఇక్బాల్, పోరెళ్ల వెంకన్న, మొగిలి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## శివ స్వాములకు అన్నదానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ప్రాంగణంలోని శివదీక్షా సన్నిదాన ఆవరణలో శుక్రవారం సుర్వి జంగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సుర్వి బాలరాజు, సుర్వి మంగమ్మ, ఎర్ర పరమేష్-మౌనిక, గణేష్-మానసల దంపతులు శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. శివ దీక్షా పరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నర్సింహా, బీమగోని శ్రీరాములు, దోటి రమేష్, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, వీరమల్ల దాసు, బూరుగు ప్రభాకర్, ముప్పిడి కృష్ణ, సదానంద, సింగనబోయిన రమేష్, శ్యామల సత్తిబాబు, సుర్వి నరసింహా, మధుసూదన్, వెన్నమల్ల రాజు, అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## చెట్టుకుని ఢీకొట్టిన స్కూటరిస్టు మృతి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)**

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన గంగనబోయిన ఐలయ్య(40) గురువారం రాత్రి ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్‌పై వెళ్తూ ఊరిలోని బద్దం రాములు ఇంటి సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఐలయ్యకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు గంగనబోయిన శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామాల నూతన కమిటీ ఎన్నిక

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 3:**
పీసీసీ రేవంత్‌రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు అనుముల మండలం చల్మారెడ్డిగూడెం, కొట్టాల, పంగవానికుంటతండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా చల్మారెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులుగా షేక్ మౌగలాల్, ఉపాధ్యాక్షులుగా మదనబోయిన వెంకన్న, మునగాల సైదయ్య, కాసుల కోటయ్య, ప్రధాన కార్యదర్శిగా కట్నం వెంకన్న, కొట్టా అధ్యక్షులుగా దుండిగల పెద్దనర్సింహా, ఉపాధ్యాక్షులుగా గుండాల అమరయ్య, బొమ్మిశెట్టి సత్యనారాయణ, మొసంగి శంకర్, ప్రధాన కార్యదర్శిగా నాగార్జున బ్రహ్మాచారి, పంగవానికుంటతండా అధ్యక్షులుగా మెగావత్ రవినాయక్, ఉపాధ్యాక్షులుగా మెగావత్ రత్ననాయక్, వెంకటేశ్వర్లునాయక్, పాపనాయక్, ప్రధాన కార్యదర్శిగా మెగావత్ శ్రీనునాయక్, యూత్ కాంగ్రెస్ చల్మారెడ్డిగూడెం అధ్యక్షులుగా చింతలచర్ల వెంకన్న, ఉపాధ్యాక్షులుగా రావుల రాంబాబు, మునగాల కోటేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ , కొట్టాల యూత్ అధ్యక్షులుగా వనం విజయ్, ఉపాధ్యక్షులుగా మొసంగి కోటేష్, కేశనబోయిన రామాంజి, పంగవానికుంటతండా యూత్ అధ్యక్షులుగా మెగావత్



అంజినాయక్, ఉపాధ్యాక్షులుగా మెగావత్ మునినాయక్, మెగావత్ అంజినాయక్ ప్రధాన కార్యదర్శిగా దుబ్బ మోహన్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కుందూరు రాజేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, రావుల శ్రీనివాస్, నకిరేకంటి సైదులుమాదిగ, కేతాలు, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, రంగానాయక్, గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్‌సేవాలాల్ జయంతి రోజున సెలవుదినం ప్రకటించాలి

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 3:**



శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15వ తేదీన జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుతు రమావత్ నరేస్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం, గిరిజన సంస్కృతికి ప్రతీక అయిన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని అదే విధంగా హాలియాలో బంజారా భవన్‌కు కేటాయించిన స్థలంలో నూతన బిల్డింగ్‌ను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు నేనావత్ అశోక్‌నాయక్, సపావత్ ప్రదీప్‌నాయక్, అఖిల్‌నాయక్, జయరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇల్లు దక్కేంత వరకు పోరాటాలు ఆగవు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**
అర్హులైన పేదవారికి డబల్ బెడ్‌రూం ఇండ్లు, స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో పేదలకు డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం డిటి సుధారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 4 వేలకు పైగా నిరుపేదలు ఉన్నారని, వారికి ఉండటానికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. రామసా ్వమిగుట్టు వద్ద ఉన ్న డబల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసి పేదలకు పంచాలని డిమాండ్ చే శారు. ఇటీవల హుజూర్‌నగర్‌లో పర్యటించిన ఐటి శాఖ మంత్రి కెటిఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.36 కోట్లతో అ సంపూర్తిగా ఉన్న ఇండ్లను బాగు చేసి పేదలకు పంచాలన్నారు. ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు దక్కేంత వరకు పోరాటం ఆగేదిలేదని ఆయన



హెచ ్చరించారు. సిపిఎం పట్టణ కార ్యదర్శి నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ కా ర్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, నర్సింహారావు, పోసనబోయిన హుస్సేన్, శీ లం శ్రీను, మురళి, సోమయ ్య, ఇందిరాల త్రివేణి, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహసంబంధాలు మెరుగవుతాయిః ఎస్.ఐ, ఎంపీపీ సలహాదారులు

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 3:**



క్రీడలతో గ్రామాలు, వ్యక్తుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని ఎస్.ఐ, క్రాంతికుమార్, అనుముల మండల ఎంపీపీ సలహాదారులు అవుల పురుషోత్తంయాదవ్ అన్నారు. శుక్రవారం అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్స వం సందర్భంగా అనుముల సోముల జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాక వ్యక్తుల మధ్య స్నేహసంబంధాలు నెలకొల్పుతాయన్నారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనుముల యాదయ్య, గాదపాక నాగయ్య, బర్పటి శ్రీను, ఇమాన్, బాలయ్య, మెండే కొండలు, గడిద శ్రీను, బొమ్మల ఎల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాత నేరేడుచర్లలో డంపింగ్‌యార్డును ఎత్తివేయాలి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**
నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో పాత నేరేడుచర్లలో ప్రస్తుతం ఉన్న డంపింగ్‌యార్డును ఎత్తివేయాలని కౌన్సిలర్లుకొణతం చినవెంకటరెడ్డి, కొదమగుండ్ల నరితలు డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర ్లలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ వాణిజ్య, వ్యాపార, విద్యా, ఉద్యోగపరంగా ఇతర గ్రామాలనుండి ప్రజలు వలస వచ్చి కుటుంబాలు పెరగడంతో ప్రతిరోజు చెత్త కూడా పెరగడంతో పాత నేరేడుచర్లలో ఉన్న డంపింగ్‌యార్డ్ స్థలం సరిపోక రోడ్డు పైకి చెత్త రావడం వలన ఆ రహదారినుండి నిత్యం పాత నేరేడుచర్ల, కమలానగర్, శాంతినగర్ గ్రామాల ప్రజలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళుతుంటారు. చెత్త వేయడం వలన కుక్కలు స్వైర విహారం చేసి ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. చెత్త వలన దుర్వాసన రావడంతో ఈ గలు, దోమలు పాత నేరేడుచర్ల, కమలానగర్, శాంతినగర్ గ్రామాల ప్రజల ఇండ్లలోకి చొరబడటంతో అనేక రకాల జబ్బుల బారిన పడి ఆస్పత్రులపాలవుతున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి జిల్లా కలెక్టర్ల దృ ష్టికి తీసుకెళ్ళగా డంపింగ్ యార్డు చుట్టు ప్రహారీగోడ నిర్మాణం, ఈగలు, దోమలు దుర్వాసన రాకుండా చేస్తామని హామీ ఇచ్చినా అమలు కావడం లేదని గ్రామ ప్రజలతో కలిసి డంపింగ్‌యార్డ్ ఎత్తివేసే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పాత నేరేడుచర్లలో కేంద్రప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న వైకుంఠదామం పనులకు శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్నా నేటికీ పనులు పూర్తి కాలేదని ఈ విషయమై కాంట్రాక్టర్‌ను గట్టిగా నిలదీయగా కోటిరూపాయలు ఖర్చు పెట్టి పనులు చేసినప్పటికీ ప్రభుత్వం







నుండి నయాపైసా రాలేదని అందుకే నిలిపి వేసినట్లు తె లిపారు. జిల్లా కలెక్టర్, అధికారులు వచ ్చి పరిశీలించి వెళ్లారు తప్ప ఇప్పటి వరకు తిరిగి పనులు చేపట్టలేదని పాత స్మశాన వాటిక స్థలంలోనే నూతన వైకుంఠదామం నిర్మిస్తున్నందు వలన మూడు గ్రామాల ప్రజలలోఎవరైనాచపోయినట్లయితే చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే వైకుంఠదామం పనులు త్వరగాపూర్తి చేయాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు.

# లోక్ అదాలత్ సభ్యుల నియామకం

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**
ఈనెల 11వ తేదీన స్థానిక కోర్టులో జరగబోయే జాతీయ మహిళ లోక్ అదాలత్‌కు జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులకు లోక్ అదాలత్ సభ్యులను నియమిస్తూ హుజూర్‌నగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ సివిల్ జడ్జి సంకేత్ మిత్ర ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా, న్యాయవాదులు కొట్టు సురేష్, కమతం నాగార్జున లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరిస్తారని ఆయన ఉత్తర్వు లో పేర్కొన్నారు. రాజీ చేసుకోబడగలిగిన కేసులను రాజీ ద్వారా పరిష్కారానికి పోలీసులు, న్యాయవాదులు, కక్షిదా రులు సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి కోరారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లోక్ అదాలత్ సభ్యులుగా నారా యణరెడ్డి, మహేష్‌లు వ్యవహరిస్తున్నట్లు పేర్కొనా ్నరు.

# మూడు రోజులు మార్కెట్‌కు సెలవు

**తిరుమలగిరి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**
రైతు సోదరులకు తెలియజేయునది ఏమనగా పెద్దగట్టు జాతర సందర్భంగా కార్మికుల కోరక మేరకు 5వ తేది ఆదివారం వారాంతపు సెలవు, 6వ తేది సోమవారం, 7వ తేది మంగళవారం మూడురోజులు మార్కె ట్ యార్డుకు సెలవు ప్రకటించనైనదని మార్కె ట్ కార్యదర్శి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి మార్కెట్ యార్డుకు ఎలాంటి సరుకులు తీసుకురావద్దని, ఒకవేళ తీసుకు వచ్చినచో ఆసరుకులు కమీషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# రైతు సమస్యల సాధన కోసమే తమ పోరాటం

**బీబీనగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తెలంగాణలోని రైతుల హక్కుల సాధన కోసమే తమ సమితి పోరాడుతుందని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ అన్నారు. శుక్రవారం యాదాద్రి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా అధ్యక్షతన బీబీనగర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల హక్కుల సాధన కోసం సమితి నిరంతరం పోరాడుతుందన్నారు. రైతు రాజ్య స్థాపన కోసం పనిచేయడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా సమితి పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో రైతే రాజు కావాలన్నదే తమ లక్ష్యమన్నారు. అనతంరం జిల్లాలోని మండల కమిటీలను ప్రకటించారు. ఆలేరు మండల అధ్యక్షునిగా బత్తుల రాజిరెడ్డి, భువనగిరి అధ్యక్షునిగా బాల రవి, ఆత్మకూర్ అధ్యక్షునిగా నరసింహా, బీబీనగర్ అధ్యక్షులు హరిబాబు, చౌటుప్పల్ అధ్యక్షునిగా రాజు, మోత్కూరు అధ్యక్షునిగా నారాయణరెడ్డి, నారాయణపురం అధ్యక్షునిగా సతీస్, పోచంపల్లి అధ్యక్షునిగా వసంత, రాజాపేట అధ్యక్షునిగా కరుణాకర్, రామన్నపేట అధ్యక్షునిగా అంజయ్య, తుర్కపల్లి అధ్యక్షునిగా మహేష్, వలిగొండ అధ్యక్షునిగా కె.రమేష్, యాదగిరిగుట్ట అధ్యక్షునిగా ఎస్.లక్ష్మయ్య, గుండాల మండల అధ్యక్షునిగా మల్లేశం, అడ్డగూడూరు అధ్యక్షునిగా రవీందర్‌రెడ్డి, మోటకొండూరు అధ్యక్షునిగా జి.స్వామి, బొమ్మల రామారం మండల అధ్యక్షునిగా నవీన్‌రెడ్డిలు నియమితులయ్యారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజూలారెడ్డి, గౌరవ అధ్యక్షులు ప్రేమ్ సాగర్,



ఆర్గనైజింగ్ సెక్రటరీ కవితారెడ్డి, సబితారెడ్డి, గౌరవ సలహాదారులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సబ్బిడి లింగారెడ్డి, ఉపాధ్యక్షులు ఆన్‌రెడ్డి జనార్ధన్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ పడిచర్ల కృష్ణ యాదవ్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

### -మాడ్గులపల్లి మండలంలో 30లక్షల సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

**మాడ్గులపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తునా న్నయని మాడ్గులపల్లి ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసిన్ ఆలీ, భారతీయ రాష్ట్ర సమితి మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస క్ర్‌రావు సహకారంతో మండలంలోని గంద్రవానిగూడెం, ఇ స్కబావిగూడెం, సీత్యాతండా, కాల్వలపాలెం, భీమనపల్లి, గుంద్ర ప్పగూడెం, గ్రామపంచాయతీలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉ పాధిహామీ పథకం నిధులు రూ.30లక్షల వ్యయంతో నిర్మాణం చే యనున్న సీసీ రోడ్ల పనులకు శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికి అందేలా చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గత పాలకుల హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని గుర్తించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండదండగా నిలిచి కెసిఆర్ నాయకత్వాన్ని బలపర్చి రేపటి బంగారు భారతదేశ సాధనలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ మౌలాలి, వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, తోపుచర్ల ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రాచూరి నరేష్, గ్రామపంచాయతీ సర్పంచ్‌లు నిమ్మల గోవిందమ్మ, వాంకుడోతు సుధాకర్, గడ్డమీది సైదులు, మేకల లింగమ్మనాగయ్య, కర్ర వనమ్మఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోనుగోటి చొక్కారావు, నిమ్మల నవీన్‌రెడ్డి, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, కొనం సత్యనారాయణరెడ్డి, రాయరపు వెంకన్న, పూర్ణయ్య, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, భిక్షంలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్, టివిఎస్ మోటార్ వాహనం ఢీ ..

**చింతలపాలెం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



టివిఎస్ ఎక్స్ఎల్ వాహనంను టిప్పర్ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైనవిషాద ఘటన శుక్రవారం మండలకేంద్రంలోని చింతల వద్ద చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం టివిఎస్ ఎక్స్ఎల్ వాహనంమీద షేక్ నబిసాబ్ (65), అతని భార్య సైదాబి మేళ్లచెరువు వైపు నుండి మండలకేంద్రానికి వస్తుండగా మండలకేంద్రం నుండి మేళ్లచెరువు వైపుగా వెళుతున్న టిప్పర్ ఢీ కొనడంతో నబీసాబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సైదాబికి స్వల్ప గాయాలు కావడంతో ఆస ్పత్రికి తరలించారన్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

## ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలి

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార**



అద్దె బస్సు డ్రైవర్లు, ప్రయాణికుల పట్ల గౌరవం వ్యవహరించాలని మిర్యాలగూడ డిపో మేనేజర్ బి.పాల్ అన్నారు. అర్టీసి ఎండి సజ్జనార్ అదేశాల మేరకు శుక్రవారం అద్దె బస్సుల డ్రైవర్లకు రోడ్డు నిబంధనలు ప్రయాణికుల పట్ల మర్యాద పూర్వక ప్రవర్తన గురించి అవగాహన కలి ్పంచారు. ఎంవిఐ జిలాని ప్రమాదాల నివారణకు డ్రైవర్లు పాటించాలి ్సన నిబంధనలు, మెలకువలను వివరించారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవర్ పూర్తి ఏకాగ్రతతో ఉండాలన్నారు. సిఐ అర్.సంధ్యారాణి పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**బీబీనగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పడమటి సోమారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లింగబస్వేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ పున ప్రతిష్టా మహోత్సవాల్లో శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, ఆలయ కమిటీ చైరక్మన్ వాకిటి బస్వారెడ్డి, ఇఓ నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాచమల్ల శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులున్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలి

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**




సంస్థాన్‌నారాయణపురం మండలం కంకణాలగూడెం, జనగాం గ్రామాల్లో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. చేపడుతున్న పనులను డిఇ శివకుమార్, ఎంపిడిఓ రాములుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శైలజా సత్యం, కురుమిద్దె కలమ్మ, ఎఇ ధనలక్ష్మి, ఎఎంసి చైర్మన్లు, కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## ఆగా మోత్కూర్‌లో యాచకుడు మృతి

### అంత్యక్రియలు నిర్వహించిన సర్పంచ్ అగా అబ్జాల్


**మాడ్గులపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



మండలం అగా మోత్కూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి యాచిస్తూ అగామోత్కూర్ పరిసరాలలో సంచరిస్తూ ఉండేవాడు. అనారోగ్యంతో బాధపడుతున ్న యాచకుడు శుక్రవారం మృతి చెందాడు. మృతి చెందిన యాచకుడికి గ్రామపంచాయతీ సర్పంచ్ అగా అబ్జల్ ఆధ్వర్యంలో హిందూ సా ంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

## ఘనంగా తిమ్మాపురం దర్గా ఉర్సు

**దామరచర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మాపురం పంచాయితీపరిధిలో గల తూర్పుతండా వద్ద వెలిసియున్న సైదులు దర్గా ఉర్సుఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవా ల మరుసటి శుక్రవారం ఇక్కడ జాతర నిర్వహించడం రివాజుగా వస్తుంది. సమీపంలోని చుట్టుపక్కల గ్రామాలు, తండాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి అక్రమణను అపాలి

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురంలో సర్వే నెం: 628లో గల ప్రభుత్వ భూమి అక్రమణకు గురవుతుందని సహోచట్టం సాధన స్రవంతి సభ్యులు శుక్రవారం మిర్యాలగూడ అర్డీఓ బి.చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలగడప రెవిన్యూ శివారులోని అవంతీపురం గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూమి అక్రమణకు గురవుతున్నప్పటికీ గ్రామపంచాయతీ కార్యదర్శి, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే స్పందించి ప్రభుత్వ భూమి హద్దులు ఏర్పాటు చేసి అక్రమణకు సహకరించిన పంచాయతీ కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవాలని సభ్యులు చిలుముల కొండల్, దేవులపల్లి కార్తీకరాజు, మధూకర్‌లు కోరారు.

## వివాహావేడుకలకు హాజరైన ప్రముఖులు

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం హౌజింగ్‌బోర్డు కాలనీలోని ఎస్‌పికన్వెన్షన్‌లో శుక్రవారం యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు చిమట మల్లయ్యయాదవ్-పాపమ్మల కుమారై వివాహావేడుకలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఅర్‌ఎస్ సీనియర్ నాయకులు నూకల హన్మంతరెడ్డిలు హాజరై నూతన వధూవరులను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి సర్నాల వెంకన్నయాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, సర్పంచులు బోగబోయిన రాజుయాదవ్, రవినాయక్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు గుండెబోయిన కోటేశ్వయాదవ్, చింతలచెర్వులింగయ్యయాదవ్,బాలాజీనాయక్, సత్యనారాయణ,రాంబాబు, బాలాజీనాయక్, సత్యనారాయణ,దారం మల్లేష్, గుండెబోయిన కోటేష్‌యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, కంచుగంట్ల లింగయ్యయాదవ్,చిలుకల అబ్బులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పశుసంపదను సంరక్షించుకోవాలి: డాక్టర్ రమాదుర్గాదేవి

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

వ్యవసాయానుబంధరంగాల్లో భాగమైన పశుసంపదను వ్యాధుల బారీన పడకుండా సంరక్షించుకోవాలని పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని రమాదుర్గాదేవి అన్నారు. శుక్రవారం స్థానికంగా అమె మాట్లాడుతూ గర్భకోశవ్యాధుల నివారణలో భాగంగా నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల్లో అందించే టీకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటి వరకు 4-8 నెలల వయస్సు గల తెల్ల, నల్ల జాతిపశువులకు గర్భాస్రావం కాకుండా 313 దూడలకు టీకాలు వేసినట్లు అమె తెలిపారు. ఈనెల 4న అలగడప నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో 75శాతం రాయితీపై గడ్డివిత్తనాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

# అదనపు విద్యుత్ చార్జీలు వేయడం సరైంది కాదు

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



*మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

పెండింగ్ విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం బోటియానాయక్‌తండాలో సందర్శించి విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకొని సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గతంలో రీడింగ్ తీయలేదని సాకు చూపి వేలాది రూపాయలు అదనపు విద్యుత్ చార్జీలు వేయడం సరైంది కాదన్నారు. నియోజకవర్గంలోని అయా మండలాల్లో కొన్ని గ్రామాల్లో పెండింగ్ విద్యుత్ చార్జీలు చెల్లించాలని వత్తిడి తెస్తున్నారని, నెల బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ కరెంట్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పడం సరైంది కాదన్నారు. సిబ్బంది అధికారులు చేసిన తప్పులకు వినియోగదారులు ఎలా బాధ్యత వహిస్తారని, అదనపు చార్జీలు వినియోగదారులు వెట్టి పరిస్థితిలో చెల్లించాలని వారిపై వత్తిడి తీసుకొస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, జగదీష్‌చంద్ర, సత్యనారాయణరావు, పరుశురాములు, పిల్లుట్ల సైదులు, రమేష్, గాదె పద్మ, హాసిని తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు టీకాలతో



## వ్యాధుల నివారణ

*త్రిపురారం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి సీజనల్‌గా సోకే వ్యాధుల నివారణ కొరకు ముందస్తు టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ సంకలమద్ది శశికళ అన్నారు. ఉచిత గర్భకోశవ్యాధి నివారణకు పశువైద్యశాఖ నిర్వహిస్తున్న అరోగ్య శిబిరాల్లో బ్రూసెల్లవ్యాధి నివారణకు టీకాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొణతాలపల్లిలో 22 పశువులకు చికిత్స చేయడంతో పాటు 4-8 నెలలు నల్లజాతి, తెల్లజాతి 30 దూడలకు టీకాలు వేసినట్లు అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ జొన్నలగడ్డ బలరాం, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి, నాయకులు మందడి రమణారెడ్డి, మదర్‌డైరీ సూపర్‌వైజర్ బొప్పాల మల్లయ్య, సిబ్బంది ఎండి అబ్దుల్ సయ్యద్, సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కంటివెలుగు

*త్రిపురారం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

అందత్వ రహిత తెలంగాణ కొరకు ముఖ్యమంత్రి కెసిఅర్ నాయకత్వంలోని టిఅర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు 2 మండల ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ అధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని రెండు బృందాల అధ్వర్యంలో చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమంలో రోగులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, కంటి అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ మండలకేంద్రంలోని రైతువేదిక,

## దాతల సేవలు అభినందనీయం

*త్రిపురారం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ నామా రాజు అన్నారు. శుక్రవారం చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జడ్‌పిటిసి ధనావత్ భారతి దాతృత్వంతో అల్పాహారం కొరకు రూ.5వేలను అందజేశారు. అల్పాహారాన్ని అమె భాస్కర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైలారుశెట్టి సైదయ్య, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, సైదులు, మకాల్‌నాయక్, ఎంఎన్‌స్వామి, మాలోతు దశరథనాయక్, దుర్గామల్లేశ్వరి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్ష పదవిలో కొనసాగుతా

### పార్టీ కార్యకర్తలు ముఖ్యం ముత్యాల సర్వయ్య



*చందంపేట,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

చందంపేట మండల పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగుతానని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య అన్నారు.శుక్రవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పార్టీ కార్యకర్తల కోరిక మేరకు పార్టీ అధ్యక్ష పదవిలో ఉంటానని, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ నాయకత్వంలో పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు బొల్లు రామకృష్ణ,మాదవరం శంకర్ రావు,కొండల్‌రెడ్డి, జక్కుల మున్నయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కోమటిరెడ్డి



*తిప్పర్తి,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామానికి చెందిన చెట్టుపల్లి లచ్చుమ్మ గత నెల 25వ తారీఖున అనారోగ్య కారణంగా మృతి చెందారు.ఈ విషయాన్ని ఇండ్లూరు కాంగ్రెస్ నాయకులు పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మరోసారి మానవత్వం చాటుకుంటూ వెంటనే బాధిత కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండ్లూరు గ్రామశాఖఎస్సీసెల్ అధ్యక్షులు ఏపూరి ఆనంద్, ఉపాధ్యక్షులు బోస్క చంటి, వార్డు మెంబర్స్ కొమ్మనబోయిన శివ, వంటెపాక ఏలియా, కాంగ్రెస్ నాయకులు పేరం శంకర్, బోస్క జలంధర్, మారుపాక ఎల్లయ్య,

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

నల్లగొండ కల్చరల్,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని విటికాలనీలో గల శ్రీదేవి భూదేవి సహిత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చరణలమధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా స్వామివారు అమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు.అంతకు ముందు స్వామి అమ్మవార్లలకు పట్టువస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి రంగురంగుల పూలతో అలంకరించిన వేదికపైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం, కంకణ ధారణ,రక్షాబంధన్, పాదప్రక్షాళన, జీలకర్రబెల్లం,వంటి కళ్యాతంతు జరిపారు. భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వేద పండితులు పవన్‌శర్మ, సాయిశర్మల ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు. అనంతరం తలంబ్రాల ఘట్టం నిర్వహించారు. కళ్యాణ పీటల మీద భక్తులు పెద్ద సంఖ్యలో కూర్చున్నారు.విద్యుత్‌దీపాలకంరణతో అంగరంగవైభవంగా జరిగిన స్వామివారి కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వివిద కాలనీలలోని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి



స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పరవశించారు. ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది.కళ్యాణం అనంతరం తీర్థప్రసాద, అన్న వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో వేనేపల్లి లక్ష్మణ్‌రావు, రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, పురుషోత్తం, నూకల జైపాల్‌రెడ్డి, గోపాలకృష్ణ, మేడం ప్రభాకర్, లింగారెడ్డి, నాగులపల్లి శ్యాంసుందర్ ,రామచంద్రయ్య,కృష్ణయ్య, బండారు ప్రసాద్, కన్మంతరెడ్డి శ్రీదేవి, బొజ్జనాగరాజు, కంకణాల నాగిరెడ్డి సాయి , తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థిక తోడ్పాటు

## . పిల్లి రామరాజుయాదవ్

నల్లగొండ కల్చరల్,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:

నల్లగొండ మండలంలో వివిద కారణాల రీత్యా చనిపోయిన పలు కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్,ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్, 8వవార్డు కౌన్సిలర్ పల్లిరామరాజు యాదవ్ ఆర్థిక భరోసా కల్పించారు. నల్లగొండ మున్సిపాలిటీ 17వ వార్డు పద్మనగర్‌కి చెందిన దేవులపల్లి సత్తయ్య కుటుంబ సభ్యులకు 10వేలు,42వ వార్డు గొల్లగూడెంకి చెందిన ఆదిమల్ల భిక్షమయ్య కుటుంబానికి 10వేలు, అదేవిదంగా మండలంలోని తొరగల్‌కి చెందిన దొడ జయమ్మ కుటుంబ సభ్యులకు10వేలు,కనగల్ మండలం ఎం.గౌరారంకు చెందిన గొనె రామారావు కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు,మొత్తం 4కుటుంబాలకుఒక్కో కుటుంబానికి 10వేల చొప్పున 40వేలరూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం పిల్లి రామరాజు యాదవ్ అందజేసి , వారికి



ఆర్థిక భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్‌నాయకులు గోనె రవీందర్‌రావు, సర్పంచ్ నాగులవంచ సులోచన శేఖర్‌రావు, శంకర్‌రావు, వనం చంద్రశేఖర్, ఉపేందర్, వీరయ్య, హేమంత్, మల్లేష్, తదితరులు ఉన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి

## రక్షిత మంచినీటిని అందించడానికి కృషి - ఎంపిపి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండలంలో అన్ని గ్రామాలలో కూడా రక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో ఎంపిపి నిధులతో మంజూరు అయిన నూతన వాటర్ ప్లాంట్‌ను బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు.గ్రామాల అభివృద్ధికి మఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి కొండయ్య, మాజి సర్పంచ్ కుశల్ రెడ్డి, ఉపసర్పంచ్ చింత సుధాకర్, వార్డు సభ్యులు అల్లి రామచంద్రన్, లెనిన్, దాసరి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు



మల్లం అంజయ్య, కోఆప్షన్ సభ్యులు చింత సైదులు, బెల్లి స్టాలిన్, చింత విక్రం, చింత మహేశ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు తమ వంతు సహకారం అందించడానికి కొందరు దాతలు ఉదార స్వభావంతో ముందుకు వచ్చారు.మన గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ ఇదే విధంగా ముందుకు వస్తే ప్రైవేటు బడులను ఢీకొట్టే విధంగా మన పాఠశాలలు రూపు దిద్దుకుంటాయని గ్రామ సర్పంచ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు.మండలంలోని కొండపాకగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు గాను పలువురు దాతలు తమ వంతు ఆర్థిక సహకారాన్ని అ ందించారు.పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా వాలంటీర్లతో విద్యాబోధన చేపిస్తున్న విషయాన్ని తెలుసుకుని వాలంటీరుకు వేతనం నిమిత్తం మిర్యాలగూడెంకు చెందిన స్వామి వాణి దంపతులు రూ.10వేలు, మాడుగుల యాదగిరి రావు మరియు కుమారులు రూ.20 వేలు,చిన్ననారాయణ పురం గ్రామానికి చెందిన మెరుగు శ్రవణ్ రూ.6 వేలు, నార్కట్‌పల్లికి చెందిన సోమ మధుసుధన్ రెడ్డి రూ.5వేలు, పెరుమాల రవి రూ.5వేల సహాయాన్ని అందజేశారు.విద్యార్థుల భవిష్యత్తుకోసం ఆర్థిక సహకారాన్ని అందజేసిన దాతలకు పాఠశాల యాజమాన్యం, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

# బసంతపురంలో బూత్ కమిటీ ఏర్పాటు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బసంతాపూర్ గ్రామంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షునిగా మెండు భగవాన్‌రెడ్డిని, ఉపాధ్యక్షునిగా జి.వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదిరశగా జే.మహేష్, కార్యదర్శిగా అనిల్‌కుమార్, కోశాధికారి మణికుమార్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్‌రెడ్డి, సాయికుమార్, కనకరాజు, అనిల్‌కుమార్, పని కుమార్‌రెడ్డి, సాయిరెడ్డి, శివకుమార్, సాయికుమార్, శ్రీకాంత్, మహేష్, శ్రీను, మహిపాల్ రెడ్డి, శ్రీధర్‌బాబు, స్వామిగౌడ్, వెంకటేష్ గౌడ్, శివ గౌడ్, వెంకటేష్, అజయ్‌కుమార్, అశోక్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, గోవర్ధన్, సింహాద్రి, నరేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాయితిబాల్‌రెడ్డి, శక్తి, కేంద్ర ఇన్చార్జ్ మాయకోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహశిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పులి సైదులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మడంల నూతన తహశిల్దార్‌గా పులి సైదులు శుక్రవారం బాధ్యతలను చేపట్టారు.గట్టుప్పల మండలం నుండి బదిలీపై ఆయన నార్కట్‌పల్లి మండల తహశిల్దార్‌గా నియమితులయ్యారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.గతంలో మధ్యంతర ఎన్నికల సమయంలో మర్రిగూడకు ఇక్కడి తహశిల్దార్‌గా విధులు నిర్వహించిన శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై వెళ్ళినప్పటినుండి నేటి వరకు నాయబ్ తహశిల్దార్ మురళిమోహన్ ఆదనపు తహశిల్దార్‌గా బాధ్యతలు కొనసాగించారుతహశిల్దార్ మురళిమోహన్, ఆర్.ఐ,విఆర్‌ఓలు, ఉన్నారు.

# అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నమిలే గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ముందుగా గ్రామంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి ర్యాలీగా వెళ్లి రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ప్రారంభించి, వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నార్లు ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఆలేరులో ఇప్పటికే 120 గ్రామాల వరకు వాటర్ ప్లాంట్ ప్రారంభించామని, అదేవిధంగా ప్రతి గడపకు వాటర్ క్యాన్లు కూడా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ,

# రఘునాథపురం కోసం కొనసాగుతున్న దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం 178వ రోజు చుట్టు ఉన్న గ్రామ ప్రజాల సమక్షంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా గుర్రం సిద్ధిరములు, మాటూరి ఉపేందర్ గౌడ్, మారమోయన సోమయ్య, సిస శ్రీపతి, కటకం నగేష్, బల్ల వెంకటేష్, ఆడెపు శ్రీశైలం, పాము సత్తయ్య, పోచమ్మ, తాటి ప్రభాకర్, బిరు వెంకటేష్ దీక్షలలో అన్ని గ్రామాల(జె.ఎ.సి) అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ నాయకుల ముందస్తు అరెస్ట్

రాజాపేట ప్రభాతవార్త:



ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూర్ ఆదేశాల మేరకు శుక్రవారం మద్దతుగా రాజ్ భవన్ ముట్టడి వెళ్లకుండా ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్ చోహాన్‌తో పాటు ఎన్ఎస్‌యుఐ నాయకులు బి.నవీన్‌నాయ్, ఎం.శ్రీనివాస్‌నాయక్, ఎం.శివకుమార్‌నాయక్, బి.శాంతిష్‌లను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

## తాళ్లగూడెంలో పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం తాళ్లగూడెం గ్రామ పరిధిలో గురువారం రాత్రి పేకాట ఆడుతున్న 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి 65430 నగదు ఆరు సెట్ల కార్డ్స్, 10 మొబైల్ ఫోన్లు, రెండు కార్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రేమించిన వ్యక్తి దక్కనందుకు యువతి ఆత్మహత్య

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన 20 సంవత్సరాల యువతి కాకల్ల మౌనిక తాను ప్రేమించిన వ్యక్తి దక్కకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని మృతురాలు తల్లి చంద్రమ్మ శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈనెల 1వ తేదీన ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోయిన మౌనిక 3వ తేదీ సోమిరెడ్డి వ్యవసాయ బావి వద్ద గల బావిలో శవమై కనిపించింది. తాను ప్రేమించిన వ్యక్తికి ఇతర అమ్మాయితో నిశ్చితార్థం కావడంతో మనస్థాపానికి గురై తన కూతురు మౌనిక ఆత్మహత్యకు పాల్పడిందని చంద్రమ్మ ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చీడ పీడలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

గుండాల ప్రభాతవార్త:

వరి పంటను ఆశిస్తున్న చీడపీడలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని శాస్త్రవేత్త మధుశేఖర్ అన్నారు. మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్.లావణ్యతో కలిసి మండలంలోని పాచిల్ల, రామారం, వెల్మజాల గ్రామాలలో వరి క్షేత్రాలను శుక్రవారం పరిశీలించారు. ముగిపురుగు(కాండం తొలుచు పురుగు)కు తోడు చలి తీవ్రత అధికం కావడంతో వరిపైరు ఎర్రబారి చనిపోతుందని అందుకుగాను క్లోరిపైరిపాస్ గని, కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ లీటర్ నీటిలో రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. కాండం కుళ్ళి వేరు నల్లబారి చనిపోతే ప్రొపికొనజోల్ పిచికారి తప్పనిసరి అన్నారు. వీటితో పాటు 13..45 లేదా ఫార్ములా నాలుగు, ఏడులను పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయడం చేస్తున్నారు. ఇలా చేయడం మంచిది కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాచిల్ల ఉపసర్పంచ్ అత్తి భాస్కర్, యాదగిరి, రామారం గ్రామ కో ఆర్డినేటర్ చెన్నారెడ్డి, బోయిని ప్రభాకర్, సంఘి రాజు భార్గవి, శ్వేత, రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహిషాసురమర్ధిని పున: ప్రతిష్ట మహోత్సవం

అడవిదేవులపల్లి,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంగణంనందు కొలువై ఉన్న భక్తుల ఆరాధ్యదేవతామూర్తులు మహిషాసు మర్ధిని, అంకాలమ్మ, ముత్యాలమ్మ విగ్రహాల పున: ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఆలయాల్లో అమ్మవార్ల విగ్రహాలను బ్రహ్మశ్రీ వేదమూర్తులు జక్కి కృష్ణావధాని ఆచార్యత్వంలో పంచకుండి విధానంలో పున:ప్రతిష్ట గావించారు. శాంతి పాష్టిక మంత్ర హవనములు,జయాది హోమాలు,బలిప్రధానం, పూర్ణాహుతి, కలసోద్వషణము, మహా కుంభాభిషేకాలంకారణ, అర్చన ,హారతి,మంత్రపుష్పం వంటి కార్యక్రమాలతో మంత్రోత్సవాల నడుమ వేదపండితులు అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. విచ్చేసిన భక్తుల జైదుర్గ జైజై దుర్గ నామస్మరణతో ఆలయం ప్రాంగణం మారుమ్రోగింది.ఈ వేడుకలు బంధు మిత్రులు,పరిసర ప్రాంతప్రజలు,తెలంగాణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ మహోత్సవాలను కన్నులార తిలకించి , తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలచే మహాన్నప్రసాదవితరణ గావించారు. ఆలయ కమిటీవారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ మహోత్సవంలో ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర అగ్రో





చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్, ఎంపిపి ధనావత్ బాలాజి నాయక్, జెడ్‌పిటిసి కుర సేవ్యానాయక్ లతో కలిసి ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ పాల్గొన్నగా,ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం. ఆలయ కమిటీవారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. వారివెంట మాజి ఏఎంసి చైర్మన్ డి.చిట్టిబాబు నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కురాకుల చిన్నరామయ్య, స్థానిక సర్పంచ్ కొత్త మర్రెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, అంగోతు హతీరాం నాయక్, కుర్రా శ్రీను నాయక్, ఎంపిటిసి పేర్ల లింగయ్య,ఉప సర్పంచ్ కొండలు, బండి వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్ బాజాని, మాజి ఏఎంసి డైరెక్టర్లు పోలు నాగార్జున, కోట్యానాయక్, పర్యానాయక్,తిరంశెట్టి కోటేశ్వర్‌రావు, నాగరాజు, పెద్ద కోటిరెడ్డి, హనిమిరెడ్డి, గాదగోని మహేష్ గౌడ్, కందుల నాగిరెడ్డి, బీమా నాయక్, బాల సత్యనారాయణ, సివ సత్యనారాయణ ,గుండా సీతారాములు, కొండలు, బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడోయాత్రలో చివరిదాకా పాల్గొని తిరిగి ఇంటికి చేరుకున్న జూలూరి ధనలక్ష్మీ

దేవరకొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏఐసీసీ కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడోయాత్రలో ప్రారంబం నుండి చివరి దాకా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకురాలు, దేవరకొండ మండల తాటికోల్ గ్రామ సర్పంచ్, సర్పంచ్ల పోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ భారత్ జోడోయాత్ర ముగించుకొని తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ కన్యాకుమారి



నుంచి కాశ్మీర్ వరకు 140 రోజులపాటు నిర్విరామంగా 75 జిల్లాల గుండా 3659 కిలోమీటర్ల మేర సాగిన యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది అన్నారు. కుల మతాలకు అతీతంగా స్వచ్ఛందంగా యాత్రలో ప్రజలంతా పాల్గొన్నారు అని తెలిపారు. యువతకు రాహుల్ నాయకత్వంపై నమ్మకం పెరిగిందన్నారు. దేశాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే అభివృద్ధి చేస్తుందన్న భరోసా రాహుల్ గాంధీ కల్పించారని ఆమె స్పష్టం చేశారు. విద్వేష పూరిత రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రేమను పంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడమే మా తక్షణ కర్తవ్యం అన్నారు. భారత్ జోడోయాత్రతో ప్రతిపక్ష నేతల వైఖరిలో మార్పు కనిపిస్తుందని, గతంలో కాంగ్రెస్‌పై విమర్శలు చేసిన ఎంతో మంది నాయకులు నేడు ప్రశంసలు కురిపిస్తూ ఎంతో మంది యాత్రకు మద్దతు తెలుపుతూ యాత్రలో పాల్గొంటున్నారని ఆమె పేర్కొన్నారు. దేశ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని త్వరలో జరగబోయే ఎన్నికల్లో జోడోయాత్ర ప్రభావం వల్ల 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తీరుతుందని బలమైన నమ్మకం ఉందన్నారు. పాదయాత్ర ఉద్దేశం రాహుల్ గాంధీ ప్రతిష్టను మెరుగుపరచడం కాదని, దేశ ప్రతిష్టను మెరుగుపరచడమేనని ఆమె తెలిపారు. 5 నెలల పాటు కొనసాగిన భారత్ జోడోయాత్రలో కాంగ్రెస్ పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజలను వివరిస్తూ దేశం ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ప్రజలను అప్రమత్తం చేశామన్నారు.




## మోత్కూరులో జిల్లా స్థాయి జోడో ఎంపిక

మోత్కూరు, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ ఆదివారం రోజున మోత్కూరు సాయిచైతన్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాల ఆవరణలో సబ్ జూనియర్ క్యాడెట్ జిల్లా స్థాయి జూడో సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి పీ.బాలరాజు తెలిపారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేకర్లతో మాట్లాడుతూ .. 12 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు, 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలబాలికలకు ఈ సెలక్షన్స్ నిర్వహిస్తున్నామని, ఇందులో ప్రథమ స్థానం సాధించిన వారు 7,8 తేదీలలో కరీంనగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. పోటీల్లో పాల్గొన దలిచిన వారు తమ ఒరిజినల్ బర్త్ సర్టిఫికేట్‌తో పాటు ఉదయం 9 గంటలకు సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలోకి రావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9908753483కు ఫోన్ చేసి సంప్రదించాల్సిందిగా

## ధర్మారెడ్డిపల్లిలో కంటి వెలుగు వైద్య శిబిరం ప్రారంభం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



శుక్రవారం పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీటీసీల పోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి, ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరు ఈ శిబిరాని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, డాక్టర్ యాదగిరి, కల్పన, వార్డ్ మెంబర్ కళ్లెం జంగారెడ్డి, సురివీ బిక్షపతి, బల్మూరి సత్తిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పరమేష్, నాయకులు సురివి శ్రీనివాస్, గోపాల్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

**నకిరేకల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సహాయ సహకారంతో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను శనివారం ఉదయం 9గంటలకు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల ముఖ్య నాయకులు, అభిమానులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

## ఎమ్మెల్యే ఈటెలకు ఘనస్వాగతం

**మిర్యాలగూడరూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన కనకదుర్గ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ మంత్రి, బీజేపీ పార్టీ చేరికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరయ్యారు. వారికి మిర్యాలగూడ వై జంక్షన్ వద్ద బీజేపీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాదినేని శ్రీనివాస్, బంటు సైదులు, పురుషోత్తం రెడ్డి, సత్య ప్రసాద్, దిండపాటి వెంకట్ రెడ్డి, సీతారాం రెడ్డి, అశోక్ రెడ్డి, విద్య సాగర్, బంటు గిరి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌కు గురై వ్యక్తి మృతి

**వలిగొండ ప్రభాతవార్త:**



విద్యుత్ షాట్ సర్క్యూట్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గొకారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు గొకారం గ్రామానికి చెందిన వి.ముత్యాలు(65) తమ సొంత పొలం వద్ద గడ్డి కోస్తుండగా మోటర్ వైరుకు తగిలి అక్కడికక్కడే విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందడానికి తన కుమారుడు పొద్దున వెళ్లిన నాన్న ఇంటికి రాలేదని తన మిత్రునితో వెళ్లి తిరిగి వెళ్లగా విద్యుత్ శాక్‌కు గురియైనట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి, మృతుని కుమారుడు వి.బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పెంద్యాల ప్రభాకర్ తెలిపారు.

## దేవాలయ విగ్రహాలు బహూకరణ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో నిర్మించ తలపెట్టిన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో దేవాలయ విగ్రహాలు బహుకరిస్తానని బిఆర్ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వినిఖిల్‌గౌడ్ కులస్తులకు తెలిపారు. అనంతరం వారు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతరాజు, పనగట్ల రాజనర్సయ్య, పనగట్ల సుదర్శన్, పనగట్ల సుభాష్, జి.రాములు, జి.మురళి, మారగాని వెంకటేష్, ప్రవీణ్, లింగంపల్లి రవి, లింగంపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు కరాటే శిక్షణ

**పెద్దవూర, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



పెద్దవూర మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బాలికలకు గాడ్స్ ఆన్ వారియర్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ కరాటే మాస్టర్ నరేష్, నరహరి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి భిక్షపతి ఆదేశాల మేరకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో బాలికపై జరుగుతున్న ఆగయిత్యాలను దృష్టిలో ఉంచుకుని, వారు తమను తాము రక్షించుకోవడానికి, కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బాలికలకు కరాటే ఎంతో అవసరమని, తమ స్కూల్లో బాలికలకు శిక్షణ ఇప్పిస్తున్నామని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా భ్రమరాంభిక సమేత మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్టాపన

**రామన్నపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త**

మండలంలోని సిరిపురం గ్రామంలో ఈ నెల 1నుండి ప్రారంభమైన శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి, శ్రీ గణపతి, సుబ్రమణ్య స్వామి, ఆంజనేయ, ధ్వజస్తంబ, నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి యంత్రస్థాపన, విగ్రహప్రతిష్ఠాపన, శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఎల్ల నాగమణిబుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో గోదర్శనం, మహాబలి, మహాపూర్ణాహుతి, స్వామి వారి దర్శనం, అష్టోత్తర నామార్చన, నీరాజన మంత్రపుష్పములు చేపట్టారు. అనంతరం శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించగా స్వామి వారల ఊరేగింపు మహోత్సవాన్ని కన్నుల పండువగా జరిపించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.టీ.సి పున్న లక్ష్మీజగన్‌మోహన్, సర్పంచి అప్పం లక్ష్మీనర్సు, ఎం.పి.టీ.సి బడుగు రమేష్, పలు పార్టీల నాయకులు కొండేటి మల్లయ్య, దైద రవీందర్, దాసిరెడ్డి శ్రవణ్‌కుమార్, జెల్ల శ్రీనివాస్, రాపోలు రమేష్, మేక అశోక్‌రెడ్డి, నర్సిరెడ్డి, కూనూరు ముత్తయ్య, అప్పం రామేశ్వరం, రాపోలు నరసింహ, రాపోలు స్వామి, నన్నూరి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన ఉద్దమర్రి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి మహేందర్, పూజారి వెంకటేశం, జహంగీర్, బిమరి సాయి బాబు, బిమరి ఓజి, చిక్కుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**రామన్నపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని టి.పి.సి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జి.యం.ఆర్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు లబ్ది చేకూరిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికే రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రను చేపట్టారని, రాష్ట్రంలో ధరణి పోర్టల్‌తో రైతులు, ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకులు ఆందోళనలను చేపట్టడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం మండలంలో పార్టీ కమిటీలు రద్దయ్యాయని, నూతన కమిటీలు, అనుబంధ కమిటీలను అతి త్వరలో నియామకాలు చేపడ్తామని, వచ్చే ఎన్నికల దృష్ట్యా అందరి ఆమోదం మేరకు పార్టీ కోసం పనిచేసే వారిని కమిటీల్లో నియమిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పి.సి.సి అధికార ప్రతినిధి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎం.పి.టీ.సి సాల్వేరు అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి జమీరుద్దీన్, నాయకులు బట్ట కృష్ణమూర్తి, మహేశ్వరం అశోక్, తాటిపాముల శేఖర్, అయ్యాడపు నర్సిరెడ్డి, లక్ష్మీనర్సు, ఎం.డి ఎజాస్, గురుక శివ, ఎం.డి మహబూబ్‌అలీ, బొడ్డు శంకరయ్య, నోముల లింగస్వామి, జాని, ఇంతియాస్, భిక్షం, నంగునూరి యాదయ్య, కొండా శేఖర్ పాల్గొన్నారు.

## పేరుకే రైతు సమన్వయ కమిటీలు

### వెలవెలబోతున్న రైతు వేదికలు

### రైతు వేదికలకు నేతలు దూరం

**ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం రైతులకు వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తున్నా ప్రజాప్రతినిదులు, రైతు కమిటీలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. వ్యవసాయ రంగాన్ని అభివృద్ది చేసేందుకు కోట్ల రూపాయలు వెచ్చింది. రైతు వేదికలు నిర్మించారు. రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. అవి పేరుకే ఉన్నాయి. వారికి ఎటువంటి అధికారాలు లేవు వారికి రైతు వేదికలలో పనులు లేవు ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసేటప్పుడు సబ్సిడీ ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, పిండి బస్తాలు ఇంకా రైతులకు కావాల్సిన వగైరా మెటీరియల్ మొత్తం సమన్వయ కమిటీల ద్వారా పంపిణీ చేయడమే ఉదేశం అని ప్రభుత్వం పేర్కొ న్నారు. కానీ ఆ సమన్వయ కమిటీలు పేరుకే ఉన్నాయి. తప్ప ఎటువంటి బాధ్యతలు ఆ కమిటీ మెంబర్లకు ఇవ్వలేదు. వ్యవసాయ మెలుకువలు నూతన వ్యవసాయ పద్దతులపై ఖర్చు రైతులతో సమావేశం నిర్వహించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం రైతు వేదికలతో పాటు రైతు కమిటీలను కూడా వేయడం జరిగింది. అధికారులతో పాటు వ్యవసాయ రంగానికి కమిటీతో పాటు ఇవ్వాల్సింది. వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగించలేదు కాబట్టి రైతు వేదికల నిర్మానం పూర్తయిన రైతు కమిటీలు మాత్రం జాడ లేవు. గత కొంతకాలంగా రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు సమావేశాలు నిర్వహించినప్పటికీ ప్రజాప్రతినిధులు రైతు కమిటీలు ముఖం చాటేస్తున్నాయి. ఆత్మకూర్ మండలం కేంద్రంలో శుక్రవారం రైతు సదస్సుతో పాటు క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. గత రెండు రోజులుగా వ్యవసాయ అదికారులు సదస్సు గురించి ప్రజాప్రతినిదులకు రైతు కమిటీలకు శుక్రవారం జరిగిన సదస్సులో ఏ ఒక్క ప్రజాప్రతిని గాని రైతు కమిటీ హాజరు కాకపోవడం విశేషం.

## తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**మర్రిగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు, ఇంటి స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలు వేలాది మందిగా ఉన్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగంతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్దాప్య పెన్షన్‌తో సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, పెరుమాండ్ల మంజుల, సునీత, ఊరిపక్క వెంకటయ్య, ఎడ్ల నరసింహ, బుయ్యని రాధిక, జంపాల రాఘవేంద్ర, గిరి, చిన్న యాదమ్మ, గుయ్యని రాధి, ఎడ్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు అందుబాటులో పల్లె దవాఖానాలు

**జడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు**

*తుంగతుర్తి, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):* గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె దకఖానాలను అందు బాటులోకి తీసుకొచ్చిందని జడ్పి చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన రూ. 10 లక్షల వ్యయంతో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంతో పాటు గ్రామీణ క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న అనారోగ్య కారణాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడి ప్రాణాలు కాపాడుకోవడం కోసం పట్టణాలకు పరిగెత్తవలసి వచ్చేదని అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలను ఆదుకునేందుకు ఎంబీబీఎస్ వైద్యులు అందుబాటులో ఉండే విధంగా పల్లె దవఖానాలను ప్రభుత్వం అందుబాటులో తెచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబి డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుంగాని కవితారాములు, మండల వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్, స్థానిక సర్పంచ్ అబ్బగాని



పద్మ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, ఎంపీడీఓ భీమ్‌సింగ్, డి. ప్రభాకర్, ఏఈ ప్రబుకిరణ్, గ్రామ కార్యదర్శి శ్రీధర్, ఉపసర్పంచ్ బాషబోయిన వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ సర్పంచ్‌లు తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, నాయకులు ముత్యాల వెంక టేశ్వర్లు, గోపగాని రమేస్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చెరుకు పరమేష్, దీప్లా నాయక్, తునికి లక్ష్మమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆకారపు సైదులు, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు రచ్చ నవీన్, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ వార్డు సభ్యులు ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికె డబుల్ బెడ్ రూమ్‌లు అందజేయాలి

*ఆలేరుటౌన్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):*



నిజమైనా లబ్ధిదారులకు డబల్ బెడ్ రూంలు అందజేయాలిన కోరుతూ శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో రైల్వే గేట్ వద్ద దరఖాస్తుదారులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుత్తా సమంతారెడ్డి మాట్లాడుతూ అధికారులు డబుల్ బెడ్ ఎంపికలో అవ కతవలకు జరిగాయని డబుల్ బెడ్ రూం ఇండ్లను నిజమైన లబ్ధిదారులకు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ ఇద్రిస్ అలీ నచ్చజెప్పడంతో రాస్తారోకో విమరించారు. స్థానిక ఎమ్మార్వో రామకృష్ణ తప్పిపోయాడని ఎస్ ఐకి వినతిపత్రం అందజేశారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేంత వారకు ధర్నాలు రాస్తారోకోలు చేస్తానని పిలుపునిచ్చారు. నిజమైన లబ్ధి దారులను అధికారులు ఎంపిక చేయాలేకపోతున్నారని వాపోయారు. ఈ కార్య క్రమంలో లక్ష్మీ, జంజాలా లక్ష్మీ, సర్వర్, హమీద, సోమలక్ష్మీ, మంజుల పెంటమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ స్వామివారి సేవలో గవర్నర్ తమిళ్‌సై సౌందర్‌రాజన్





*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):* యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సై సౌందర్‌రాజన్ శుక్రవారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గవర్నర్‌కి యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సాదర స్వాగతం పలికారు. ప్రధాన ఆలయం తూర్పు రాజగోపురం గుండా స్వామివారి ఆలయంలోకి దర్శనముకు వెళ్లిన గవర్నర్‌కి ఆలయ మర్యాదలతో, మంత్రోచ్ఛారణలు చేస్తూ ప్రధాన అర్చకులు నల్లంతీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు, మాధవ చార్యులు ఇతర అర్చక బృందం పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో గర్భాలయంలో స్వంభువులను దర్శించుకుని శ్రీ స్వామివారి ముందు అష్టోత్తరం, స్వర్ణపుష్పార్చన ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ముఖమండపంలో వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహించారు. గవర్నర్‌కు తీర్థప్రసాదాలను ఇన్చార్జి ఈవో రామకృష్ణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలు అందజేశారు. గవర్నర్ వెంట ఆలయ డిఈవోలు దోర్బల భాస్కర శర్మ, ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబు, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, డిసిపి రాజేష్ చంద్ర, రాజన్‌బాబు, రమ్యోహన్, ఇతర ఆలయ అధికారులు, ఉద్యోగులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. మొదటగా ఈవో కార్యాలయం ముందు గవర్నర్‌కు పోలీసు గౌరవ వందనం అందించారు. ఉదయం 8:29 గంటలకు యాదగిరిగుట్టకు వచ్చి గవర్నర్ 9:03 గంటలకు తిరిగి హైదరాబాదు వెళ్లిపోయారు. గవర్నర్ రాక సందర్భంగా ఆలయ ఉద్యోగులు, అధికారులు, పోలీసు అధికారులు ప్రత్యేకంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అరగంట పాటు గవర్నర్ పర్యటన యాదగిరిగుట్టలో జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలి

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు**

*ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):* కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన శక్తి కేంద్ర ఇంచార్జిల మండల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల మందికి రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉండగా యువకుడికి ఇవ్వలేదన్నారు. గత మూడేళ్లుగా ఉచితంగా రేషన్ బియ్యం అందజేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 12 సంక్షేమ పథకాలను ప్రజలకోసం ప్రవేశపెట్టగా రాష్ట్ర



ప్రభుత్వం వారిని ప్రయత్నం చేసింది అన్నారు. మండలంలో 28 సభలను 14 మంది శక్తి కేంద్ర ఇంచా ర్జిలు నిర్వహించాలని తెలిపారు. బీజేపీ నియోజకవర్గంలో ప్రతి నెల 15 రోజులు ప్రజల సమస్యలపై సందర్శించి మాట్లాడుతుందని తెలిపారు. బీజేపీ నియోజకవర్గంలో ప్రతి నెల 15 రోజులు ప్రజల సమస్యలపై సందర్శించి మాట్లాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పందిరి రామ్‌రెడ్డి, కాపరవి, సంద్యాల సైదులు, వాటి కరుణాకర్‌రెడ్డి, దండా వెంకటరెడ్డి, పందిరి మాదవరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

*నూతనకల్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):* తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపెల్లి యాదగిరితో పాటు వారి కుమారుడు దరిపెల్లి కమలాకర్ లు సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్నల ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ కనకటి పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్నెం రమేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పెద్దింటి మధు, నాయకులు కనకటి వెంకన్న, యామగాని వెంకన్న, మన్యం శంకర్, కాస శంకర్, జాల రవి, కొలిచెల్మ లక్ష్మయ్య, దరివెల్లి మధు, మేంచు నగేష్, రాచకొండ లింగయ్య, ఎల్లయ్య, కాట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
యాదగిరి గుట్ట, యాదాద్రి, భువనగిరి, భువనగిరి టౌన్, భువనగిరి రూరల్, భువనగిరి క్రైం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364